RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 237 బుధవారం 26 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## హైడ్రా, జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం

- ఇక ఆ ముప్పులు తప్పినట్లే!
- హైదరాబాద్ నగరంలో అగ్నిప్రమాదాలు, వరద ముంపు నివారణకు రెండు ప్రత్యేక కమిటీలు
- వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి
- ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలి
- క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి వరద నీరు దగ్గరలో ఉన్న చెరువుల్లోకి చేరేలా చూడాలి




హైదరాబాద్ నగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై జీహెచ్ఎంసీ, హైడ్రా ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వరద ముప్పుతో పాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్షించారు.అవగాహన కల్పించాలి : అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్?ఎంసీ అధికారులతో మరో కమిటీ వేయాలని ఇరు కమిషనర్లు నిర్ణయం తీసుకున్నారు. - మిగతా 2 లో

## త్వరలోనే కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం!



- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ పచ్చజెండా
- ప్రస్తుత విస్తరణలో నలుగురి అవకాశం?
- వీటితో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు భర్తీ?
- కేబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేసే అవకాశం వస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం

త్వరలోనే రాష్ట్రంలో మంత్రివర్గం విస్తరణ జరగనుంది. సోమవారం సాయంత్రం దిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, - మిగతా 2 లో

## 'ఆ ప్రాంతాలను ఖాళీ చేయాల్సిందే'




- పాకిస్థాన్‌కు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్
- జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే
- భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు
- పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు

## శ్రీశైల మల్లన్న క్షేత్రంలో 27 నుంచి ఉగాది మహోత్సవాలు

- రోజు అలంకారంలో దర్శనమివ్వనున్న భ్రమరాంబాదేవి
- ఈ నెల 27 నుంచి 31 వరకు ఐదురోజుల పాటు ఘనంగా ఉగాది మహోత్సవాలు
- కర్నాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు
- ఇప్పటికే పాదయాత్ర ద్వారా క్షేత్రానికి భక్తులు
- ఆలయం సమీపంలో అన్నపూర్ణాభవనంలో అన్న ప్రసాద వితరణ
- భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం



శక్తిపీఠం, జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఈ నెల 27 నుంచి ఉగాది మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ నెల 31 వరకు ఐదురోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ఉగాది వేడుకలకు కర్నాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఇప్పటికే పాదయాత్ర ద్వారా భక్తులు క్షేత్రానికి చేరుకున్నారు. వారి కోసం దేవస్థానం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది.

- మిగతా 2 లో

## 500 బెదిరింపు కాల్స్ వచ్చాయి

- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందేను ఉద్దేశిస్తూ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా మరోసారి కీలక వ్యాఖ్యలు
- నా వ్యాఖ్యలకు స్పందించిన కొందరు నాపై బెదిరింపులకు పాల్పడ్డారు
- వాక్ స్వాతంత్య్రం, భావప్రకటనా స్వేచ్ఛ కేవలం ధనవంతులు, శక్తివంతులమైన వారికి మాత్రమే కాదని తెలిపారు




## ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం




- మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందం
- జార్జియన్ నేషనల్ వర్సిటీతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- రూ.1,300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న జీఎన్‌యూ
- గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతో పాటు 500 మందికి ఉపాధి
- రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య
- ఏపీ విద్యారంగాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు ఈ ఒప్పందం

## విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం



- ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థ
- విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో చర్చ
- 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దె భవనాల్లో
- సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువు
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.11,600 కోట్లతో ఏర్పాటు

ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గర ఉన్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదని చెప్పారు.విద్యాశాఖ బడ్జెట్ పద్దుపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం ఇచ్చారు. గత ఏడెనిమిదేళ్లుగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని..ఇది మంచి పరిణామం కాదని చెప్పారు. 662 రెసిడెన్షియల్ స్కూళ్లు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని అన్నారు. సుమారు 2 లక్షల మంది విద్యార్థులు అరకొర వసతులతోనే చదువుకొంటున్నారని చెప్పారు. - మిగతా 2 లో

## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు




- జీఎస్టీ నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రకటన
- లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది
- ఆదాయపు పన్ను బిల్లు వర్షాకాల సమావేశాల్లోనే

## మొదటిపేజీ తరువాయి

## 'ఆ ప్రాంతాలను ఖాళీ చేయాల్సిందే'



అంతర్జాతీయ వేదికపై భారత్‌ను నిందించాలని మరోసారి యత్నించిన పాకిస్థాన్‌కు మళ్లీ భంగపాటు ఎదురైంది. జమ్మూకశ్మీర్?పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి భారత్ గట్టిగా చురకలంటించింది. ఆ ప్రాంతం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని మరోసారి స్పష్టం చేసింది. పాక్ చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కశ్మీర్ భూభాగాలను ఖాళీ చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై చర్చ సందర్భంగా మాట్లాడిన పాక్ ప్రతినిధి సయ్యద్ తారిఖ్ ఫతేమీ, జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ ఆరోపణలపై ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఆ దేశం అనవసర అంశాలను లాగుతోందని మండిపడ్డారు. సంకుచిత, విభజన ఎజెండాతో ఈ వేదిక దృష్టిని మళ్లించే కుతంత్రాలు చేయడం మానుకుంటే మంచిదని సూచించారు."భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. జమ్మూకశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని ఆక్రమించుకునేందుకు పాకిస్థాన్ నిరంతరంగా యత్నిస్తోంది. దాన్ని పాకిస్థాన్ కచ్చితంగా ఖాళీ చేయాల్సిందే. సంకుచిత, విభజన ఎజెండాతో ఈ వేదిక దృష్టిని మళ్లించే కుతంత్రాలు చేయడం మానుకుంటే మంచిదని సూచిస్తున్నాం."గతవారం ఐరాస మానవ హక్కుల సంఘం సమావేశంలోనూ పాక్ జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించింది. దీనికి భారత్ కూడా దీటుగా బదులిచ్చింది. పాక్ పదే పదే అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వం అని ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేరని భారత్ పేర్కొంది. సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చురకలంటించింది.

## 500 బెదిరింపు కాల్స్ వచ్చాయి



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పై స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారి తీశాయి. మరోసారి ఆయన శిందేను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మిత్రపక్షమైన భాజపాకి కూడా శిందే అంటే ఇష్టం లేదని భావిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. "నా వ్యాఖ్యలకు స్పందించిన కొందరు నాపై బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ వివాదం అనంతరం 500 పైగా బెదిరింపు కాల్స్ వచ్చాయి. వారంతా శివసేన పార్టీకి చెందిన వారే." అంటూ మరోసారి శిందేపై కీలక వ్యాఖ్యలు చేశారు.కాగా.. ఇటీవల హబిటాట్ స్టూడియోలో జరిగిన ఓ కార్యక్రమంలో ఏక్‌నాథ్ శిందేపై కునాల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆయనను ద్రోహితో పోల్చడంతో పాటు.. 'దిల్ తో పాగల్ హై' అనే హిందీ పాటలోని చరణాలను రాజకీయాలకు అనుగుణంగా మార్చి అవమానకర రీతిలో పాడారు. ఇది శివసేన శిందే వర్గానికి ఆగ్రహం తెప్పించింది. దీంతో కార్యకర్తలు ఆ స్టూడియోపై దాడి చేశారు. 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు.. కునాల్‌పై కేసు నమోదు చేశారు.ఈ ఘటన తర్వాత స్పందించిన కునాల్.. తనకు గుణపాఠం చెబుతానని రాజకీయ నేతల నుంచి బెదిరింపులు వస్తున్నాయని పేర్కొన్నారు. వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ కేవలం ధనవంతులు, శక్తివంతులమైన వారికి మాత్రమే కాదని తెలిపారు. తనపై చట్టబద్ధంగా ఎలాంటి చర్యలు తీసుకున్నా పోలీసులకు, కోర్టులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. తాజాగా శిందే వర్గానికి చెందిన కార్యకర్తల చర్యపై స్పందించిన కునాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## విద్య వ్యవస్థలో మార్పులు తీసుకొస్తాం



స్కూళ్లు మంజూరు చేయడం మంచిదే.. కానీ వసతులు కూడా కల్పించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతూ పాఠశాలలకు పంపించే పరిస్థితి ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.స్కూల్‌లో ఉన్న పిల్లల గురించి ఇంటిదగ్గర ఉన్న తల్లిదండ్రులు ఆందోళన చెందే పరిస్థితులు ఉండకూడదని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. అన్ని స్కూళ్లలో అవసరమైన దిద్దుబాటు చర్యలు ప్రారంభించామని అన్నారు. విశాల తరగతి గదులు, ల్యాబులు, తాగునీటి వసతి, క్లీన్ వాష్ రూమ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ టీచర్లంతా మెరిటోరియస్.. వారు తాము పనిచేసే విద్యా సంస్థలను ఓన్ చేసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను రూ.11,600 కోట్లతో ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.ఎడ్యుకేషన్ కమిషన్ సూచనల మేరకు విద్యా వ్యవస్థను బాగుచేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. 11 వేలకు పైగా టీచర్లను భర్తీ చేశామని ఉద్ఘాటించారు. 12 యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తుచేశారు. కొత్త కోర్సులను పరిచయం చేశామని తెలిపారు. పిల్లల పాఠశాలల పెంచేందుకు, ఎంఎన్‌సీ కంపెనీలు, విదేశీ యూనివర్సిటీలతో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీలు ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. యూనివర్సిటీల్లో డిటెన్షన్, డ్రాపౌవుట్స్, మల్టీపుల్ ఎంట్రీస్, మల్టీపుల్ ఎగ్జిట్స్, కామన్ సిలబస్, అంశాలపై చర్చించేందుకు ఇదివరకే కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక వచ్చాక అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఫీజు రెగ్యులేటరీ కమిటీని నియమిస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# త్వరలోనే కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం!



మొదటిపేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు.రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్' అంతర్జాతీయ సదస్సు'పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం.ఆరుగురికి చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి, రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

**ఈ ఎమ్మెల్యేలకు ఛాన్స్ దక్కే అవకాశం**

మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం.చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి పేరును కూడా చర్చించినట్లు సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. ఈయనను మంత్రివర్గంలో తీసుకోవడానికి సీఎం రేవంత్ గట్టిగా కోరుకున్నట్లు తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలో విస్తృతంగా చర్చ జరిగింది. అయినా ఎన్నికల ముందు మంత్రి పదవి ఇస్తామనే హామీ మేరకు ఇవ్వనున్నట్లు సమాచారం.ఒకవేళ కేబినెట్‌లో ఆరు ఖాళీలను భర్తీ చేసే అవకాశం వస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్?రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్?రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్?, బాలూ నాయక్, మురళీ నాయక్?, రాంచంద్రునాయక్? , ప్రేమ్‌సాగర్ రావు తదితర పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉప సభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉంది. చీఫ్? విప్? పదవికి ఆదిశ్రీనివాస్?కు అవకాశం ఉన్నట్లు సమాచారం. మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, ఏప్రిల్ 3న కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం."పార్టీ పెద్దలతో తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగింది. వారు అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారు. త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివ స్తాయని ఆశిస్తున్నాం. అన్ని విషయాలపైనా చర్చించారు. మా నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారు. తుది నిర్ణయం ఏఐసీసీ తీసుకుంటుంది." – మహేశ్?కుమార్? గౌడ్?, టీపీసీసీ అధ్యక్షుడు

# ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ఎస్ఈయూ (జీఎన్‌యూ)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సోమవారం ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయం స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ.1,300 కోట్ల పెట్టుబడి పెడుతుంది. దీంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతో పాటు 500 మందికి ఉపాధి లభించనుంది.అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు పెట్టుబడి, సాంకేతికత, ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులో ఉంచడంలో జీఎన్‌యూ సహకారం అందిస్తుంది. ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల మార్పు, పరిశోధనలు, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం.టెక్నాలజీ, బిజినెస్, హెల్త్, ఏఐ తదితర అత్యాధునిక ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు జీఎన్‌యూ శిక్షణ ఇస్తుంది. 2002లో స్థాపించిన జీఎన్‌యూ, జార్జియాలో డైనమిక్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన నాలుగు ఇంటర్నేషనల్ అక్రెడిటెడ్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్‌తో పాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీలతో ఈ వర్సిటీకి భాగస్వామ్యం ఉంది.ప్రపంచ పటంలో నిలిపేందుకు : రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచ పటంలో నిలిపేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఒప్పందం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వర్సిటీ ద్వారా ఏపీలో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయన్నారు. ఏపీ విద్యార్థులను ప్రపంచ స్థాయి



నాయకులుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు.

**అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ! – జీఎన్‌యూతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం**

జీఎన్‌యూ వ్యవస్థాపకులు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యా వ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గువ్రాడ్జె, ఇండియా ఆపరేషన్, అడ్మిషన్స్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానందమూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఛైర్మన్ హష్మిక్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ సాయికాంత్ వర్మ, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కళాశాల విద్య డైరెక్టర్ భరత్ గుప్తా పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న క్షేత్రంలో 27 నుంచి ఉగాది మహోత్సవాలు



మొదటిపేజీ తరువాయి

**రోజుకో అలంకారంలో అమ్మవారు**

ఈ నెల 27న భ్రమరాంబ అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో, 28న మహాదుర్గగా భక్తులకు దర్శనమిస్తారు. 29న క్షేత్రంలో మహాసరస్వతి అలంకరణలో కటాక్షించనుండగా.. ప్రభోత్సవం, నందివాహనసేవ, వీరాచార విన్యాసాలు, అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు జరుగనున్నాయి. 30న అమ్మవారి రమావాణిసేవిత రాజరాజేశ్వరిగా కటాక్షిస్తారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం ఉంటుంది. అలాగే, రథోత్సవం నిర్వహిస్తారు. 31న అమ్మవారు నిజరూప దర్శనం అంటే.. భ్రమరాంబాదేవిగా దర్శనమిస్తారు. పూర్ణాహుతి, అశ్వవాహనసేవ జరుగుతుంది.

**భక్తులకు చలువపందిళ్లు..**

ఉగాది ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. టోల్‌గేట్ వద్ద బసవవనం, సిబ్బంది వసతి గృహాల వద్దనున్న బాలగణేశవనం, పాతాళగంగ మార్గంలో శివదీక్షా శిబిరాలు, ఆలయ పుష్కరిణి వద్ద పర్వతవనం, దక్షిణమాడవీధిలోని రుద్రాక్షవనం, శివాజీవనం, మల్లమ్మకన్నీరు మొదలైనచోట్ల భక్తుల కోసం చలువ పందిళ్లు వేయించింది. కాలిబాట మార్గంలో వెంకటాపురం, నాగలూటి, దామర్లగుంట, పెద్దచెరువు, కైలాసద్వారం వద్ద చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఉగాది మహోత్సవాల కోసం 1.36లక్షల నీటిని సరఫరా చేయనున్నది.

**అన్న ప్రసాదాల వితరణ**

భక్తులకు ఆలయం సమీపంలో అన్నపూర్ణాభవనంలో అన్న ప్రసాద వితరణ చేయనున్నది. నాగలూటి, కైలాసద్వారం, క్షేత్రపరిధిలోని పలుచోట్ల కన్నడ భక్తబృందాలు అన్నదానం చేస్తున్నాయి. ఆయా సంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నది. ఉగాది ఉత్సవాల సందర్భంగా భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అవసరమైన మెడిసిన్స్‌ను దేవస్థానం వైద్యశాలలో అందుబాటులో ఉంచింది. క్షేత్రానికి వచ్చే వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్‌ను ఏర్పాటు చేసింది. గణేశ్ సదన్ ఎదుట సెంట్రల్ పార్కింగ్ వద్ద బస్సులు నిలిపేందుకు ఏర్పాట్లు చేసింది. అలాగే, కార్లతో పాటు ఇతర వాహనాల కోసం క్షేత్ర పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల సమీప ప్రాంతం (హెలిప్యాడ్ ఏరియా) దేవస్థానం ఆగమ పాఠశాల, ఆర్టీసీ బస్టాండ్ వెనుక విభూతిమఠం సమీప ప్రాంతం ఫిల్టర్ బెడ్ సమీప ప్రాంతం, మల్లమ్మ కన్నీరు, కొత్త వాసవీసత్రం దగ్గర భక్తులు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసింది. ఉత్సవాల సందర్భంగా పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఆరు జోన్లు, 11 సెక్టార్లు, 67 ప్రదేశాలుగా విభజించింది.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

ఉత్సవాల్లో భక్తులను అలరించేందుకు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నది. దక్షిణమాడవీధిలోని ఉద్యానవనం, ఆలయ పుష్కరిణి వద్ద భ్రామరీ కళావేదిక వద్ద, శివదీక్షా శిబిరాలు, దేవస్థానం గోసంరక్షణశాల సమీపంలో యాంఫీథియేటర్ వద్ద పలు కన్నడ సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత నేపథ్య గాయనీ గాయకులతో కన్నడ భక్తి సంగీతవిభావరి, కన్నడ భక్తిరంజని, ప్రవచనాలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వామిఅమ్మవార్ల కైంకర్యంలో భాగంగా గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు నిర్వహించారు.

# ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు

మొదటిపేజీ తరువాయి

వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో జరిగిన ఆర్థిక బిల్లు 2025పై చర్చలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రకటనలు చేశారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు.

**డిజిటల్ పన్ను రద్దు..**

ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్నును కూడా రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది.

**దయచేసి లైన్‌లో ఉండండి.. 15 బిలియన్ గంటలట!**

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. 2016 జూన్ 1 నుంచి ఆన్‌లైన్ ప్రకటన సేవలపై 6శాతం ఈక్వలైజేషన్ లెవీ విధిస్తున్నారు. ఇప్పుడా పన్నును రద్దు చేస్తున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు.

**ఆదాయపు పన్ను బిల్లు వర్షాకాల సమావేశాల్లోనే..**

ఇక, బడ్జెట్ తొలి విడత సమావేశాల్లో తీసుకొచ్చిన నూతన ఆదాయపు పన్ను బిల్లును తదుపరి



పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో చర్చకు తీసుకొస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. ఫిబ్రవరి 13న ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అనంతరం దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపించారు. ఈ కమిటీ దీనిపై అధ్యయనం చేసి వచ్చే పార్లమెంట్ సమావేశాల తొలి రోజు నాటికి నివేదికను సమర్పించాల్సి ఉంది. అందువల్ల దీనిపై వర్షాకాల సమావేశాల్లో చర్చ చేపడుతామని ఆర్థిక మంత్రి తెలిపారు. ఇక, తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలమ్మ వివరించారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

# హైడ్రా, జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం




మొదటిపేజీ తరువాయి

ఈ రెండు కమిటీలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాలను తెలుసుకోవడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.వరద నీరు సాఫీగా సాగేందుకు చర్యలు : ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నివాసాలు, వాణిజ్య సముదాయాల యజమానులు నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు, వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు.అగ్నిప్రమాదాలను నివారించాలి : క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి వరద నీరు దగ్గరలో ఉన్న చెరువుల్లోకి చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని ఆదేశించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నగరంలో వరద ముప్పుతో పాటు అగ్నిప్రమాదాలను నివారించాలని ఆదేశించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

బుధవారం 26 - 03 - 2025

# రెండు లక్షలకు పై గా జనాభాను తగ్గించి చూపించారు

**మార్చి 18 మాలలకు చీకటి రోజు**

**కుట్ర పూరితమైన వర్గీకరణ తో మాలలకు**

**పూర్తిగా అన్యాయం**

**భవిష్యత్ కార్యాచరణను రూపొందించి పోరాటం**

**కొనసాగిస్తాం**

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య**



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 25 :** మాలల జనాభాను తగ్గించి చూపించి అన్యాయం చేశారని, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మండిపడ్డారు.2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాలలో ఎస్సీల జనాభా 54,32,680 గా ఉంటే షమీం అక్తర్ .ఇచ్చిన నివేదికలో మూడు గ్రూపులుగా కలిపి 52 ,17 ,580 జనాభాగ గా చూపించి మాలల జనాభాను 2,15,100 నితగ్గించి చూపించినట్లు కుట్రపూరితంగా అన్యాయం చేశారని, చెన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పుల తడకగా ఉన్న జస్టిస్ శమీమ్ అక్తర్ కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేసిన మార్చి 18 మాలలకు చీకటి రోజు అన్నారు. దళితులను విభజించి రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కల్పిస్తున్నారని అన్నారు. సమాన, విస్తృత అవకాశాలను అందు కోకుండ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటినా, ఉమ్మడి రాష్ట్రం లోని 2011 జనాభా లెక్కలు తీసుకోవడం తో మాలల కు అన్యాయం జరిగిందని తెలిపారు. 2007 లో ఉషమెహ్రా కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ లో తెలంగాణ ప్రాంతం లో మాలల కంటే మాదిగలు అభివృద్ధి చెందారని చెప్పిందని, ఈ పదేండ్ల కాలంలో మాదిగలు తెలంగాణలో మరింత అభివృద్ధి చెందారని లెక్కలు తెలియ జేస్తుంటే, మాలలను అభివృద్ధి చెందిన గ్రూపులో చేర్చి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత సమయంలో మాల సమాజమంతా ఆవేదనతో ఉందని త్వరలో మాల మహానాడు రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించి పోరాటం కొనసాగిస్తామని, చెన్నయ్య పేర్కొన్నారు. ఈ సమావేశం లో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గులవెంకటేశ్వర్లు మాల మహానాడు సీనియర్ నాయకులు జంగా శ్రీనివాస్ బంగి ఆనంద్ రావు, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి ఎం సరళ,ఎం శ్రీకాంత్ రామాంజనేయులు,అనిల్ కుమార్ ఎల్ల స్వామి, బాలకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భౌగోలిక తెలంగాణ మాత్రమే వచ్చింది

**సిద్దిపేట, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభలు తేదీ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగాయి. ఇందులో మెదక్ సిద్దిపేట జిల్లా నుండి సభ్యులు ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కన్వీనర్ తెలంగాణ ప్రజాఫంట్ బాధ్యుడు నాగభూషణం కోకన్వీనర్ మంతెన సంజీవరావు పాల్గొన్నారు.రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాట్లాడుతూ మనకు భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని మన అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజాస్వామ్య తెలంగాణ కావాలని అందుకు ఐక్యంగా ఏర్పడి పాలకులను ప్రజల వైపున నిలబడి ప్రశ్నించి సాధించుకోవాలని చెప్పారు.కోకన్వీనర్ మంచన సంజీవరావు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అణగారిన ప్రజలపై జరుగుతున్న అమానుష దాడులను వారి బ్రతుకులకు భరోసా ఇవ్వని విధానాన్ని విమర్శిస్తూ రైతాంగం ఆదివాసి దళితుల అభివృద్ధికై మనమంతా సంగటితం కావాలన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ డిటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు టి రాజిరెడ్డి గారు సుదీర్ఘ ఉద్యమ కార్యక్రమాలను వివరిస్తూ ఉద్యమాల్లో అమరులైన ఆకుల భూమయ్య కనకాచారి బెల్లి లలిత బాటలో నడిచి నప్పుడే ప్రజాస్వామిక తెలంగాణ సాకార మౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగిటి నరసింహులు వక్తలు డిటిఎఫ్ ఉపాధ్యక్షులు చంద్ర భాను, శ్రీనివాస్ రాష్ట్ర కో కన్వీనర్ జీ సత్తయ్య సిహెచ్ నర్సింలు మధుసూదన్ రెడ్డి అక్కారం సత్తయ్య గారి పాటలు సభను ఉరుతలిగించాయి.తెలంగాణ ప్రజాఫంట్ సిద్దిపేట జిల్లా కమిటీ వేయడం జరిగింది. అధ్యక్షులు జంగిటి నరసింహులు ఉపాధ్యక్షులు చంద్రమౌళి, వెంకటి ప్రధాన కార్యదర్శి మేకల ఎల్లయ్య కార్యదర్శి సిహెచ్ విజయ్ కోశాధికారి రంగయ్య కార్యవర్గ సభ్యులు యాదవ్ గౌడ్ రాజనర్సు బొల్లె నర్సింలు కుంటయ్య ఈ కమిటీ తీర్మానాలు ప్రవేశపెట్టింది.తీర్మానాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.కార్పొరేట్ విద్యా వైద్యం నిరోధించి ప్రభుత్వ విద్యా వైద్యం అందించాలి అని ఏకగ్రీవంగా కోరారు.

## గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలు

**హనుమా పురం గ్రామ సమస్యలు పరిష్కరించాలి**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మండల కార్యదర్శి దయ్యాల నరసింహ పల్లెర్ల అంజయ్య**




**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 25 :** గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాలను అందించాలని ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ,మండల కార్యదర్శి దయ్యాల నరసింహ పల్లెర్ల అంజయ్య లు డిమాండ్ చేశారు. హనుమా పురం గ్రామంలో స్థానికంగా ఉన్న రోడ్లు, వీధిలైట్లు, పెన్షన్లు, అర్హులైన వారికి ఇందిరమ్మ గ్రామ సభల ద్వారా గుర్తించి పరిష్కారం చేయాలని కోరారు.స్థానిక కార్యదర్శికి సమస్యలపై వినతిపత్రం ఇచ్చి అనంతరం మాట్లాడుతూ హనుమాపురం - అనంతరం- తాజ్ పూర్ రోడ్డు వరకు, కురుమ గూడెం - మన్నె వారు పంపు వరకు,హనుమాపురం పాలకేంద్రం -బస్వాపూర్ వరకు, హనుమపురం ఎస్సీ కాలనీ - సోమనాథ్ చెరువు వరకు బీటీ రోడ్డును వేయాలి అని డిమాండ్ చేశారు.గ్రామంలో మొత్తం 1150 మీటర్ల వరకు సి సి రోడ్డు అవసరం ఉన్నందున వెంటనే రోడ్లు మంజూరు చేయాలి అని , పేర్కొన్నారు. గ్రామంలో వీధి దీపాలు, దోమల నివారణకు దోమల మందును అన్ని వార్డులలో కొట్టాలని సూచించారు. కురుమ గూడెంలో వాటర్ ఫిల్టర్ కోసం సింగిల్ ఫేస్ మోటర్, పైపులు, గ్రామంలో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం 30 వేల రూపాయలు, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు గ్రామసభల ద్వారా గుర్తించి వెంటనే ఇవ్వాలని తెలిపారు. వీరితోపాటు నాయకులు శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య, సహాయ కార్యదర్శి బండి శ్రీను, దయ్యాల మల్లేష్, తోటకూరి నాగరాజు, కుసుమ మధు, పిట్టల సత్తయ్య, కొన్నే పాండు, పిట్టల ఎల్లయ్య, ముద్దం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలను ఆవిష్కరించాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేత


**అంబేద్కర్ మహాత్మా గాంధీ విగ్రహాలను వెంటనే ఆవిష్కరించాలి అంబేద్కర్ యువజన సంఘం**



**తెలంగాణ సేన :** గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో నగర సుందరీకరణ లో భాగంగా ముట్ రాజ్ పల్లి లో ఏర్పాటుచేసిన మౌంటెన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ గాంధీ విగ్రహాల ఆవిష్కరణ చేయాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చింతగింది మల్లేశం మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ముట్ రాజ్ పల్లి లో మౌంటెన్ లో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ గార్ల విగ్రహాలు ఆవిష్కరణ కు సిద్ధమై సంవత్సర కాలం గడుస్తున్న ప్రారంభోత్సవం జరగలేదు, వచ్చేనెల ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని విగ్రహాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కు వినతి పత్రం అందజేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నత్తి నరేష్, పెద్దింటి నవీన్, నత్తి శివకుమార్, చింతకింది యాదగిరి,మర్కుక్ మహేష్, నత్తి మల్లేశం,పెద్దింటి కరుణకర్, పెద్దింటి స్వామి,బయ్యారం దాసు,పెద్దింటి రవీందర్,దుబ్బాక మధు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి

**రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవి కుమార్**



**భువనగిరి ,తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 25 :** పట్టణంలోని రాయగిరి శ్రీ మల్లికార్జున స్వామి మరియు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి పూజలు చేసిన అనంతరం, ఆలయ కమిటీ రవికుమార్ ను సన్మానించారు . సందర్భంగా మాట్లాడుతూ రాయగిరి గ్రామ వాసులు ప్రాంత ప్రజలందరూ మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపు నూరి నాగ భూషణం, ఉపాధ్యక్షులు అవిశెట్టి పాండు , మల్లేష్ యాదవ్ ,మేకల బాల నరసింహ ,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాజు యాదవ్ ఉపాధ్యక్షుడు ఆవిశెట్టి నవీన్ యాదవ్ గ్రామ యాదవ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయం : ఎమ్మెల్యే శ్రీ గణేష్

**రెజిమెంటల్ బజార్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద సి. సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో**

**ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 25 :** మానవసేవే మాధవ సేవ అని.. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. వేసవి కాలాన్ని పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిత్రబోయిన సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ లోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....అన్ని కులాలు, మతాల కన్నా మానవత్వం గొప్పదని అన్నారు. ప్రతి ఏడాది వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వేసవి శిభిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సి. సంతోష్ యాదవ్ ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆయా ప్రాంతాలలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో తాను కూడా ప్రజలకు ఇలాగే సేవా కార్యక్రమాలు చేస్తూ... వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే గెలిచి ప్రజలకు సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నియోజకవర్గం లోని నిరుద్యోగు లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరీ శంకర్, నంది కంటి రవి ,బాబురావు, రేపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊకే రమేష్ కు నివాళులర్పించిన టీజీ ఎటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం



**కొత్తగూడ తెలంగాణ సేన :** ఊకే కృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిజీ ఏటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వారి సోదరుడు వూకే రమేష్ ఇల్లందు మసివాగు వాస్తవ్యులు ఇటీవల అనారోగ్యంతో కాలం చెందారు నేడు వారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ జిల్లా ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్ధ బోయిన బిక్షం.ఈ కార్యక్రమంలో గౌరవ ముఖ్య అతిథి మాజీ శాసనసభ్యులు శ్రీ గుమ్మడి నరసయ్య ఇల్లందు కబ్బాకుల రవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచా రవీందర్ జిల్లా కార్యదర్శి గీతపెల్లి కృష్ణ బయ్యారం మండల ఏటీఎఫ్ టీజీ అధ్యక్షులు కుంజ లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి చాపల రమేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పూనం బాలరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వుండం నాగేందర్ రాష్ట్ర కోశాధికారి మరియు తదితరులు నివాళులర్పించారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణలో భాగంగా గ్రూప్ వన్ లో బేడ బుడగ జంగాలని చేర్చడం హర్షించదగ్గ విషయం అని చదువుకుంటున్న పిల్లలకు ఒక మార్గం నిర్దేశించినట్టుగా బేడ బుడగ జంగం కులస్తులలో వెలుగులు పూజించడంలో ప్రభుత్వం సహకరించినందుకు కృతజ్ఞతలు చల్లపల్లిలోనే బేడ బుడగ జంగం కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వైద్య శాఖ మహత్యాలు దామోదరం రాజనర్సింహ గారికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. పర్వతం అబ్బాయా కొండపల్లి నరసింహ కడమంచి నరేందర్ తూర్పాటి విష్ణు తూర్పాటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మిడ్జిల్లో ఏఐ తరగతులు బోధన ప్రారంభం

**తెలంగాణ సేన, మిడ్జిల్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో కంప్యూటర్ ఆధారిత ఏఐ బోధన తరగతులను మంగళవారం డీఈవో ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ఏఎమ్ఒ శ్రీనివాస్. సీఎంఓ బాలు యాదవ్ ఎంఈఓ వెంకటయ్య జిహెచ్ఎం జానకమ్మ ప్రైమరీస్కూల్ టీచర్స్. సీఆర్పీ లు గోపాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**మిర్యాలగూడ,తెలంగాణ సేన :** మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయకులు సన్మానించి హర్షం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో తడకమళ్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ సైదిరెడ్డి, రౌతు సాయిలు, మచ్చ వెంకన్న, బొజ్జ వెంకటేష్,లింగయ్య, అప్పారెడ్డి,జిల్లా శ్రీను, అనిల్, జానికిరెడ్డి, దుర్గయ్య,అంజి, యాదగిరి,నర్సింహా ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో తప్పుడు రిపోర్టులు పంపిస్తే కఠిన చర్యలు

**ఆత్మకూరు ( యం ) తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**సిబ్బంది తో సమీక్ష సమావేశంలో కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి ,తెలంగాణ సేన న్యూస్, మార్చ్ 25 :** ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తప్పవని, కలెక్టర్ హను మంతరావు హెచ్చరించారు. మంగళవారం ఆత్మకూర్( ఎం) తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధరణి పై ప్రత్యేకసమావేశం నిర్వహించారు. సమయ పాలన పాటించని అధికారులకు ,చర్యలకు ఆదేశాలు జారీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.రిజిస్ట్రేషన్ నిమిత్తం వచ్చిన రైతులతో మాట్లాడి, సమస్యను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ ను పరిశీలించారు.కుల ధ్రువీకరణ , ఇతర సేవలను ,కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి అని తెలిపారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి అని,రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 557 రేషన్ కార్డులు ఉండగా, 1450 యూనిట్స్ ఉండగా త్వరగా విచారణ చేయాలని ఆదేశించారు. మండల పంచాయతీ అధికారి తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేయా లని,అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు

**మోత్కూరు తాహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**తాహశీల్దార్ , ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష**

**కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్ ,మార్చ్ 25 :** ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యతా లోపిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. ధరణి లో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.ధరణి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న ,దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి అని,రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు లను త్వరగా విచారణ చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది తో ఎల్ ఆర్ స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఎల్ఆర్‌స్‌ని వేగవంతం చేయడానికి,అందరూ కృషి చేయాలని సూచించారు.

## సమయపాలన పాటించని డాక్టర్‌ల పై చర్యలు

**మోత్కూరు పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ - కలెక్టర్ హనుమంతరావు**



**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్, మార్చి 25 :** సమయ పాలన పాటించని డాక్టర్లపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. మంగళ వారం మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు ఓపిని సంబంధించిన వివరాలను తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులను ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హాస్పిటల్ లో మార్పు కనిపిస్తుంది, ఇకనైనా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.గర్భిణి స్త్రీలు ప్రసవానికి గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చే విధంగా కృషి చేయాలి అని,వైద్యులకు సూచించారు.

## దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకులు కాంగ్రెస్ గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి వారి తనయుడు ఈరోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న యువ నాయకుడు యంగ్ డైనమిక్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి వారి జన్మదిన సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ చేసిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ , నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లాగౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫీక్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, జిల్లా %చీూఖ×% కోఆర్డినేటర్ అల్లి అనిల్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సలీం, నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మాదారపు చరణ్, చిట్టీ ప్రశాంత్, మచ్చకంటి మనోజ్ కుమార్, దేవా, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గరీబోళ్లకు అండగా ప్రణయ్ దేవ్



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఆధ్వర్యం నర్సంపేట పాతతాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్షలకు సభ అధ్యక్షులుగా జలగం రమేష్ నిర్వహించగా. ముఖ్య అతిథిగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అందే రవి మాదిగ ప్రజా దండోరావ్యవస్థాపకజాతీయ అధ్యక్షులు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరం గరీబోళ్ల బస్తీ . రిలే నిరాహార దీక్షలనుఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరంగరీబ్ బస్తీలో గుడిసెలు వేసి నాలుగు సంవత్సరాలు కావస్తుంది. ఇప్పటివరకు పురుషులకు కరెంటు సౌకర్యం ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని. నీళ్ల సౌకర్యం కల్పించాలని పట్టాలి.ఇండ్లకు పట్టాలు ఇవ్వాలన ప్రజా శక్తి యోధుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విజ్ఞప్తి చేస్తున్న విజ్ఞప్తి రిలే నిరాహార దీక్షలు.నర్సంపేట టౌన్ లోని వరంగల్ రోడ్డు సర్వే నెంబర్ 813లో అంబేద్కర్ నగర్ గరీబోళ్ల బస్తి వాసులు గూడు లేని వాళ్ళు గుడిసెలు వేసుకొని మూడు సంవత్సరాల 11 నెలలు ఇండ్లు వేసుకుని గడుపుతున్నాం. మా ఇండ్లకు పట్టాలు. ఇంటి నెంబర్లు. కరెంటు సౌకర్యం. నీళ్ల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గరీబోళ్లబస్తిలోఎండకు ఎండుతూవానకుతడుస్తూ చలికి తట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం275 గుడిసె వాసులుఅనేక ఆటుపోట్లకు. క్రిమి కీటకాలకు తట్టుకుంటూ కుటుంబ పోషణ లు .చేసుకుంటున్నాం.ప్రభుత్వం మమ్ములను గుర్తించి ఇండ్లు పట్టాలు ఇవ్వాలని కోరుకుంటున్నాం. అదేవిధంగా వ్యవసాయ కూలీల.మైనమాకు.ఆర్థిక భరోసా ఉపాధిని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. దీక్షల్లో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు.ఉప్పన్ సాంబయ్య. రజిత అనిత.సరోజన .ప్రమీల విజయ. వినోద సమ్మక్క ప్రమీల నిర్మల సారమ్మతదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ అభి వందనాలతో దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు 9550971439.

## భూతల స్వర్గం భూటాన్ తక్కువ బడ్జెట్‌లో వెళ్లొద్దామా



ఇండియా పక్కనే ఓ అందమైన ప్రపంచం. చుట్టూ కొండలు, మధ్యలో సుందరమైన ఆవాసాలు. ఇంకా అంతరించిపోని రాచరిక పాలన.. సుందర వనాలకు, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు నిలయం. అదే భూటాన్ దేశం. చిన్న దేశమే కానీ చింతలేని ప్రజలు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన జీవితం గడుపుతున్న ప్రజలు వీరే కావడం మరో విశేషం. ఈ అందమైన టూర్ కోసం ఐఆర్ సీటీసీ కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో ప్రయాణ చార్జీలు, భోజన సౌకర్యాలు, వసతి కూడా ఉన్నాయి. రాయల్ భూటాన్ ఇంటర్నేషనల్ ప్యాకేజీ పేరుతో దీనిని తీసుకొచ్చింది.

**భూతల స్వర్గం.. భూటాన్**


ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టుగా ఉండే ఈ దేశం ఇప్పుడిప్పుడే ఇంటర్నెట్ సాయంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బౌద్ధ మతాన్ని అనుసరిస్తారు. వీరి సంప్రదాయ వేషధారణ ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హిందూ మతం రెండో అతిపెద్ద మతంగా ఉంది. కలుషితం కాని ప్రకృతి వనరులు ఈ దేశానికి మరో ప్రత్యేకత. నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే ఈ దేశం సహజ అందాలతో కనువిందు చేస్తోంది.

**భూటాన్ టూర్ ప్యాకేజీ వివరాలు..**

**తక్కువ బడ్జెట్ లోనే..**

కోల్ కతా నుంచి ఈ ప్రయాణం మొదలవుతుంది. 9 రాత్రులు, 10 పగళ్లు ట్రిప్ ఉండనుంది. ప్రతి శనివారం సీల్దా నుంచి ట్రైన్ బయలుదేరి వెళ్తుంది. ఇందుకు సంబంధించి భూటాన్ అందాలను చూపుతూ ఐఆర్ సీటీసీ విడుదల చేసిన వీడియో ఒకటి కనువిందు చేస్తోంది. టికెట్ ప్రారంభ ధర రూ. 63,900గా తెలిపింది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకోవాలనుకునేవారు ముందుగా ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ కు వెళ్లి దానిలో బుక్ నౌ అనే ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.

## ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం టాప్ 10 టిప్స్..! ఇవి ఫాలో అయ్యి చూడండి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి



గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేయవద్దు. వాకింగ్, జాగింగ్ లేదా శ్వాస వేగాన్ని పెంచే ఇతర వ్యాయామాలు చేయడం వల్ల గాలిలోని హానికరమైన కణాలు లోపలికి వెళ్లే అవకాశం ఉంది. తగినంత నీరు తాగడం వల్ల మీ శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం మంచిది. గాలి కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీ రోగనిరోధక శక్తిని పెంచడం. దీని కోసం విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు బాగా ఎక్కువగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోండి. మీరు ధూమపానం చేస్తుంటే వెంటనే మానేయాలి. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే నగరంలో నివసిస్తుంటే ఇది చాలా ముఖ్యం. సిగరెట్ తాగడం కంటే మీ ఊపిరితిత్తులకు హాని కలిగించేది మరొకటి ఉండదు. సిగరెట్లలోని హానికరమైన రసాయనాలు గాలిలోని హానికరమైన కణాలతో కలిసి మీ ఊపిరితిత్తులకు చాలా ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ప్రతి రోజు శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కడుపుతో శ్వాసించడం, పెదవులను దగ్గరగా ఉంచి శ్వాసించడం వంటి వ్యాయామాలు చేయవచ్చు. మీ ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి స్పృహతో కూడిన ప్రయత్నం అవసరం. అధిక కాలుష్యం ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించడం, నీటిని పుష్కలంగా తీసుకోవడం, పోషకమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం మానేయడం, శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా మీరు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.

## హైదరాబాద్ టు బెంగళూరు బుల్లెట్ రైలు.. కేవలం రెండు గంటల్లోనే



హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్-బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## మీ ప్రియమైన వారితో బెస్ట్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? అద్భుతమైన ప్రదేశాలు ఇవే



ప్రేమికుల వారం కొనసాగుతోంది.. ఇప్పుడు ప్రేమికులంతా ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో వారు ఒకరినొకరు ప్రత్యేకంగా భావించడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్టరు. ఆ రోజు వారిద్దరూ కలిసి ప్రపంచానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో గడపాలని కోరుకుంటారు. అదే సమయంలో కొంతమంది ప్రేమికులు మంచి, అందమైన పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్తుంటారు. మీరు కూడా ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి బయటకు వెళ్లాలనుకుంటే, ఇక్కడ మేము మీకు కొన్ని ప్రదేశాల గురించి చెబుతున్నాము. మీరు ఈ ప్రదేశాలను సందర్శించి ఒక రోజులో తిరిగి రావచ్చు. ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి వెళ్లడానికి ఉత్తమమైన ప్రదేశాలను చూడండి

**బృందావనం:** చాలా మంది జంటలు తమ భాగస్వాములతో కలిసి బృందావనం వెళ్లాలని కోరుకుంటారు. ఇది ఆధ్యాత్మిక ప్రదేశం అయినప్పటికీ, మీరు ఇక్కడ ప్రశాంతమైన రోజు కోసం వెళ్ళవచ్చు. శ్రీకృష్ణుడు, రాధా రాణిలకు అంకితం చేయబడిన ఇక్కడి ఆలయాలు చాలా అందంగా ఉంటాయి.. మీరు ఢిల్లీలో ఉంటున్నట్టయితే, బృందావన్ నుండి ఒక రోజులో ఈజీగా తిరిగి రావచ్చు.

**ముర్తల్:** మీరు ప్రయాణంతో పాటు తినడం, తాగడం ఇష్టపడే వారైతే.. ఈ ప్రదేశాన్ని సందర్శించవచ్చు. ముర్తల్ ఢిల్లీ వాసులకు ఒక ఆసక్తికరమైన ప్రదేశం. వారాంతాల్లో చాలా రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొన్ని ప్రసిద్ధ ధాబాలు ఉన్నాయి. ఇక్కడ లభించే పరాఠాలు చాలా ఫేమస్. ఇక్కడ మీరు ఒక రోజంతా హాయిగా గడిపేసి తిరిగి ఇంటికి వెళ్ళే ప్రయాణ ప్రదేశాలు ఇక్కడ చాలా ఉన్నాయి. రాత్రి వేళ దూడకు జన్మనిచ్చిన గేదె.. ఉదయాన్నే చూసిన యజమాని షాక్

**ఆగ్రా:** ప్రేమ పక్షులకు ఆగ్రా అత్యంత అందమైన ప్రదేశం. ఫిబ్రవరి నెలలో ఇక్కడ వాతావరణం అంత వేడిగా ఉండదు. అంత చల్లగా ఉండదు. మీ భాగస్వామితో కలిసి ఆగ్రాలోని తాజ్ మహల్‌ని సందర్శించండి. ఆపై ఇక్కడ మరికొన్ని ఇతర పర్యాటక ప్రదేశాలను కూడా చుట్టేయండి.

**మనేసర్:** ఢిల్లీ వాసులకు కొత్తగా ఇష్టమైన ప్రదేశాలలో మనేసర్ కూడా ఒకటి. ఈ ప్రదేశం ఢిల్లీ నుండి కేవలం 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. మీరు ఇక్కడికి ఒక రోజు వచ్చి హోటల్ లేదా రిసార్ట్‌లో బస చేయవచ్చు. ఇది కాకుండా, ఇక్కడ సందర్శించడానికి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

**దమ్దామా సరస్సు:** ఢిల్లీలో నివసించే వారు తమ భాగస్వామితో కలిసి గురుగ్రామ్‌లోని దమ్‌డమా సరస్సుకి కూడా వెళ్ళవచ్చు. ఇక్కడ మీరు బోటింగ్ ఆనందించవచ్చు. ఇది కాకుండా, మీరు ఇక్కడ క్యాంపింగ్ మరియు కొన్ని కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్రదేశం ఒకే రోజులో సందర్శించడానికి కూడా బాగుంటుంది.

## భారతదేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న రెండు క్యాన్సర్లు.. మహిళలకు ప్రమాదం!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. నేడు ప్రపంచం మొత్తం దాని గుప్పిట్లో ఉంది. కొత్త క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశం కూడా ఈ ప్రమాదకరమైన వ్యాధికి అతీతంగా లేదు. ఇది వేగంగా వ్యాపిస్తోంది. మనం డేటాను పరిశీలిస్తే.. 2019 లో భారతదేశంలో దాదాపు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 9.3 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి.

**మహిళలు బాధితులుగా మారుతున్నారు:** ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం! లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి జెపి నడ్డా సమాధానంగా నేషనల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) పోర్టల్‌ను ఉటంకిస్తూ, దేశంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో మహిళలు దీనికి బలైపోతున్నారని అన్నారు. ఈ రెండు రకాల క్యాన్సర్లకు ఇప్పటివరకు 23 కోట్లకు పైగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. దేశంలో ఎంత మంది మహిళలు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు? దేశంలో 14 కోట్లకు పైగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. ఈ కాలంలో 57,184 మంది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించారు. వారిలో 50,612 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. దీనితో పాటు, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం కూడా వేగంగా పెరుగుతోంది. దేశంలో 9 కోట్లకు పైగా



మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర మంత్రి నడ్డా తెలిపారు. ఈ వ్యాధి 96,747 మంది మహిళల్లో గుర్తించారు. దీని కింద 86,196 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. %చీూ-చీజణ% కింద నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల (%చీజణ%లు) నిర్ధారణ, నిర్వహణ కోసం 2018లో కేంద్ర ప్రభుత్వం జాతీయ %చీజణ% పోర్టల్‌ను ప్రారంభించింది.

## చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు శుభవార్త.. ఈసారి వారికి ప్రత్యేక సౌకర్యం



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. ఈ సంవత్సరం చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభమవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగ నాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్హ్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్ ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్హ్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. 30 రోజుల పాటు ఉదయాన్నే బార్లీ నీరు తాగండి.. మీ శరీరంలోమ్యాజిక్ లా చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్హ్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు.. అవసరమైతే, కుమావోన్ డివిజన్ నుండి మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## భారతదేశంలో బ్రిటిష్ పాలన లేని ఏకైక రాష్ట్రం..! తెలిస్తే షాక్ అవుతారు..!

బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఎలా స్వాధీనం చేసుకుని వందల సంవత్సరాలు పాలించారో మనందరికీ తెలుసు. వారు భారతీయ ప్రజలను చాలా దోచుకున్నారు. కానీ ఈ దేశంలో ఒక రాష్ట్రంలో వారి పాలించే కల నెరవేరలేదు. వారు దానిని ఎప్పటికీ జయించలేకపోయారు. ఈ రాష్ట్రం బ్రిటిష్ వారి అణచివేత నుండి ఎలా తప్పించుకోగలిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోవాజి**


ఈ రాష్ట్రంలో సంపద లేదని లేదా అందంగా లేదని కాదు. దాని అందానికి పర్యాటకుల మొదటి ఎంపిక ఇప్పటికీ ఇదే. సముద్రం చుట్టూ ఉన్న చాలా అందమైన రాష్ట్రం గోవా గురించి మనం మాట్లాడుతున్నాం. పోర్చుగీస్ వారు ఈ రాష్ట్రాన్ని బ్రిటిష్ పాలన నుండి కాపాడారు.

**పోర్చుగీస్ రాక**

బ్రిటిష్ వారికి ముందే పోర్చుగీస్ వారు 1498 సంవత్సరంలో భారతదేశానికి చేరుకున్నారు. వాస్కోడాగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తర్వాతనే పోర్చుగీస్ వారు ఇక్కడ వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఈ సమయంలో బ్రిటిష్ వారికి పోర్చుగీస్ వారికి మధ్య అనేక యుద్ధాలు జరిగాయి. కానీ గోవా ఎప్పుడూ బ్రిటిష్ వారి ఆధీనంలో లేదు.

**బ్రిటిష్ వారి రాక**

బ్రిటిష్ వారు 1608లో భారతదేశంలోని సూరత్‌కు చేరుకున్నారు. వారు వ్యాపారం చేస్తూ భారతీయ వనరులను సంపదను తమ దేశానికి తరలించారు. క్రమంగా వారు దేశాన్ని ఆక్రమించడం కూడా ప్రారంభించారు. అయితే వారు 1947లో భారతదేశాన్ని విడిచి వెళ్లవలసి వచ్చింది.



**గోవా విముక్తి**

భారతదేశంలోని గోవా రాష్ట్రం వారి పాలనలో లేదు. దేశం మొత్తం స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. గోవా పోర్చుగీస్ పాలనలోనే ఉంది. పోర్చుగీస్ వారు భారతదేశంలో దాదాపు 400 సంవత్సరాలు ఉన్నారు.

**స్వాతంత్ర్యం తర్వాత కూడా..**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు గోవా పోర్చుగీస్ వారి పాలనలో కొనసాగింది. తరువాత గోవాను 1961లో పోర్చుగీస్ వారు విడిచి వెళ్లడంతో గోవా రాష్ట్రం భారతదేశంలో పూర్తిగా కలిసిపోయింది.

# ఇంటిని న్యాచురల్‌గా కూల్ చేసేయండిలా



ఏసీ, కూలర్ లేదని బాధపడకుండా ఇంట్లో ఈ చిన్నపాటి మార్పులు చేసి కూడా రోజంతా కూల్ గా ఉండొచ్చు. మీ ఇంట్లో సహజంగా ఉండే వస్తువులతోనే ఎండాకాలం హీట్ ని తరిమేయొచ్చు. అందుకోసం మీరు కొంత సమయం కేటాయించగలిగితే ఈ సీజన్ మొత్తం హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. మీరు చేసే ఈ చిన్న పనులే మీ ఇంటిని చల్లగా మార్చేస్తుంది. ఎండాకాలంలో ఇంట్లో ఉంటే ఏసీ వదిలి అడుగు బయటపెట్టలేం. ఇప్పుడున్న ఎండల్లో ఈ హీట్ ను బీట్ చేయాలంటే మినిమం ఏసీ లేదంటే కూలర్ ఉండాల్సిందే. కానీ రోజంతా వీటి వాడకం అందరికి కుదరదు. కరెంటు బిల్లు మోతెక్కిపోతుంది. అందుకే ఇంటిని ఇలా సహజంగా కూల్ గా ఉంచుకునే టిప్స్ ట్రై చేయండి. ఇవి ఆర్టిఫిషియల్ చల్లదనం వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ నుంచి మీ ఇంట్లో వారిని రక్షిస్తుంది. రోజంతా ఇంటిని చల్లగా ఉంచుతుంది. డైరెక్ట్ సన్ లైట్ ను ఇంట్లోకి రాకుండా అడ్డుకోవడానికి కర్టెన్స్ ఎంతో ముఖ్యం . అయితే, ఈ కాలంలో లేత రంగులకన్నా కూడా ముదురు రంగు కర్టెన్లు బాగా పనిచేస్తాయి. వీటి స్థానంలో మీరు వెదురు బ్లైండ్లు, ఖస్ కర్టెన్లను కూడా ఉపయోగించవచ్చు. ఒకవేళ మీకు మంచి బాల్కనీ ఏరియా ఉంటే ఇక్కడ ఈ జనపనారతో తయారు చేసే ఖస్ కర్టెన్లను వాడటం వల్ల ఇల్లంతా ఎంతో చల్లగా మారిపోతుంది. వీటి మీద అప్పుడప్పుడూ నీటిని చిలకరిస్తే ఇక ఆ రోజుకు సరిపడా చల్లదనం లభించినట్టే.ఇంట్లో గాలి ఫ్లో బాగుండాలంటే ఎదురెదురుగా ఉన్న తలుపులు, కిటికీలను తెరిచి ఉంచండి. ఉదయం, సాయంత్రం చల్లగా ఉన్న సమయంలో కాసేపు వీటిని తెరిచి ఉంచడం వల్ల ఇంట్లో వేడి గాలి బయటకు వెళ్లిపోతుంది. ఇంటిని తాజాగా ఉంచడానికి ఇండోర్ కూలింగ్ ప్లాంట్లను ఉపయోగించండి. స్థల పరిమితుల కారణంగా ఫ్లాట్‌లో నివసించే చాలా మందికి పెద్ద పెద్ద మొక్కలు పెంచుకోవడం వీలుపడదు. దీని కోసం, మీరు నిలువు వెర్టికల్ గార్డెన్ ను ప్రయత్నించవచ్చు. అప్పుడు మీకు చిన్న బాల్కనీ స్థలంలో చిన్న కుండీలను నిలువుగా ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది.

మొక్కలు వేడిని గ్రహిస్తాయి, తేమను విడుదల చేస్తాయి. గాలి నాణ్యతను మెరుగుపరుస్తాయి. కలబంద ఇండోర్ గాలిని చల్లబరుస్తుంది. అరెకా పామ్ గాలిని తాజాగా చల్లగా ఉంచే సహజ హ్యూమిడిఫైయర్. స్నేక్ ప్లాంట్ రాత్రిపూట ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది. మీ పడకగదిని చల్లగా చేస్తుంది. పీస్ లిల్లీ అదనపు తేమను గ్రహిస్తుంది. తేమ స్థాయిలను తగ్గిస్తుంది. ఇంట్లోనే ఎయిర్ కూలర్ తయారు చేసుకోవచ్చు. తక్షణ శీతలీకరణ ప్రభావం కోసం ఫ్యాన్ ముందు ఒక గిన్నె ఐస్ ఉంచండి. కాటన్ ఫాబ్రిక్ కు మారండి కాటన్ బెడ్‌షీట్లు తేలికపాటి ఫాబ్రిక్‌ను వాడండి ఎందుకంటే అవి గాలి పీల్చుకునేలా, తేలికైనవిగా ఉంటాయి తేమను దూరం చేయడంలో సహాయపడతాయి, మిమ్మల్ని చల్లగా సౌకర్యవంతంగా ఉంచుతాయి. అవి మెరుగైన గాలి ప్రసరణను కూడా విడుదల చేస్తాయి. వేడి పెరుగుదలను తగ్గిస్తాయి.

## మేకప్ విషయంలో ఈ పొరపాట్లు చేస్తున్నారా?



ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. అయితే చాలా మంది వేగంగా రెడీ కావడం కోసం కొన్ని తప్పులను చేస్తున్నారు. ఇవి చర్మానికి హానికరం కావచ్చు. మేకప్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంటుంది.ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమైపోయింది. అయితే కొంత మంది వేగంగా రెడీ కావడానికి కొన్ని తప్పుడు అలవాట్లు పాటిస్తారు. ఇవి చర్మ ఆరోగ్యానికి హానికరం కావచ్చు. రోజంతా ఆఫీసులో ఉన్నాక ఫంక్షన్‌కి వెళ్లాలంటే ఇంటికి వెళ్లే టైం ఉండకపోవచ్చు. చాలా మంది ఉదయం వేసుకున్న మేకప్ పై మరోసారి టచ్‌అప్ ఇస్తారు. కానీ ఇది తప్పు. చర్మం చక్కగా తేమగా ఉండాలి కానీ అలా మేకప్‌ను మళ్లీ వేసుకుంటే ముఖం పొడిబారిపోతుంది, మృతకణాలు పేరుకుంటాయి. పైగా ఈ విధానం మొటిమలు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. ఇప్పటికే మేకప్ వేసుకున్నా, ఇంక సన్‌స్క్రీన్ అవసరమేంటి..? అనుకునే వారు కూడా ఉంటారు. కానీ ఇది పెద్ద పొరపాటు. మధ్యాహ్న వేళల్లో బయటికి వెళ్లాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరి. మేకప్ వేసుకున్నా, వేసుకోకపోయినా, సన్‌స్క్రీన్ లేకపోతే చర్మం ఎండకు బలవుతుంది. కాబట్టి ముందుగా సన్‌స్క్రీన్ రాసుకుని దాని మీద మేకప్ వేసుకోవడం ఉత్తమం.మేకప్ బ్రష్‌లను వాడిన తర్వాత శుభ్రం చేయకపోతే వాటిలో బ్యాక్టీరియా పెరుగుతుంది. అలా మళ్లీ వాడితే మొటిమలు, అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. కనీసం వారంలో ఒకసారి బ్రష్‌లను సున్నితంగా కడిగి శుభ్రపరచాలి.తలస్నానం చేసిన వెంటనే హెయిర్ డ్రయర్, స్ట్రెయిట్నర్, కర్లర్ వాడటం వల్ల జుట్టులో సహజ నూనె ఆవిరైపోతుంది. ఫలితంగా జుట్టు పొడిగా మారి విరిగిపోతుంది. వీటిని తరచూ వాడకూడదు. సహజంగా ఆరనివ్వడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే తడిగా ఉన్న జుట్టును దువ్వడం కూడా మంచిది కాదు. అలసిపోయి రాత్రి అలాగే నిద్రపోవడం చాలా మందికి అలవాటు. కానీ ముఖంపై మేకప్ అలాగే ఉండిపోతే చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. ఫలితంగా చర్మం మృతకణాలతో నిండిపోతుంది. ఇది మొటిమలకు కారణమవుతుంది. అందుకే నిద్రకు ముందు ముఖాన్ని శుభ్రంగా కడగడం తప్పనిసరి. మేకప్ ప్రోడక్ట్‌లను కొన్నాక వాటి గడువు ముగిసినా పట్టించుకోకుండా వాడడం చాలా మంది చేస్తారు. కానీ ఎక్స్‌పైరీ అయిన ఉత్పత్తులను వాడితే చర్మ సమస్యలు రావచ్చు. కనీసం ఏడాదికొకసారి మేకప్ ప్రోడక్ట్‌లను రీచెక్ చేసి అవసరమైనవి మార్చుకోవడం మంచిది. ఈ చిన్న చిట్కాలను పాటిస్తే మీ చర్మం ఆరోగ్యంగా మెరిసిపోతుంది. మేకప్ వేసుకున్నా, వేసుకోకపోయినా, ఆరోగ్యాన్ని రక్షించుకోవడం ముఖ్యం.

## ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్ వాడొచ్చా?



ఏసీ నడుస్తున్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వాడొచ్చా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. కొంతమంది ఇది అవసరం లేదని భావిస్తారు, కానీ నిజానికి ఇది గదిలోని గాలిని సమానంగా చల్లబరచడంలో సహాయపడుతుంది. దీని వల్ల ఏసీ ఎక్కువ పని చేయాల్సిన అవసరం తగ్గి, విద్యుత్ ఖర్చు కూడా తగ్గించుకోవచ్చు. ఏసీ నడుస్తున్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వాడొచ్చా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. కొంతమంది ఏసీతో పాటు ఫ్యాన్ ఉపయోగించకూడదని భావిస్తారు. ఎందుకంటే ఫ్యాన్ వేడి చేసిన గాలిని కిందికి తోసి గదిని వేడిగా మారుస్తుందని అనుకుంటారు. కానీ నిజానికి సీలింగ్ ఫ్యాన్ గదిలోని గాలినే చక్కగా ప్రసరింపజేస్తుంది. ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్ ఉపయోగించడం వల్ల గది సమృద్ధిగా చల్లబడుతుంది.సీలింగ్ ఫ్యాన్ గదిలోని గాలిని సమానంగా చల్లబరుస్తుంది. ఏసీ నుంచి విడుదలయ్యే చల్లని గాలిని గదిలోని అన్ని మూలలకు చక్కగా వ్యాపింపజేస్తుంది. దీని వల్ల గదిలో ఉన్న వారికీ మరింత సౌకర్యంగా అనిపిస్తుంది. గదిలోని గాలిని వేగంగా చల్లబరచడం వల్ల ఏసీ ఎక్కువ పని చేయాల్సిన అవసరం తగ్గుతుంది.ఏసీ ఎక్కువ సమయం నడవకుండా తక్కువ సమయంలోనే గది చల్లబడేలా ఉండేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గదిలోని తలుపులు మూసివేయడం వల్ల చల్లని గాలి బయటకు వెళ్లకుండా ఉంటుంది. దీని వలన గదిలో చల్లదనం ఎక్కువ సమయం కొనసాగుతుంది. ఇది ఏసీ శక్తిని ఆదా చేసేలా సహాయపడుతుంది. ఏసీని ఎక్కువ సమయం నడిపితే విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుంది. అయితే ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్‌ను తక్కువ వేగంతో నడిపితే విద్యుత్ వినియోగం తగ్గించుకోవచ్చు. ఏసీ ఉష్ణోగ్రతను 24 నుండి 26 డిగ్రీల మధ్య ఉంచి ఫ్యాన్‌ను తక్కువ వేగంతో నడిపితే గది వేగంగా చల్లబడుతుంది.సాధారణంగా ఏసీని 6 గంటల పాటు నడిపితే 12 యూనిట్ల వరకు విద్యుత్ ఖర్చవుతుంది. కానీ ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్ కూడా వాడితే కేవలం 6 యూనిట్లు మాత్రమే ఖర్చవుతుంది. అంటే విద్యుత్ ఖర్చు తక్కువ అవుతుంది. దీని వలన ఏసీ ఉపయోగం వల్ల వచ్చే ఖర్చును తగ్గించుకోవచ్చు. సమగ్రంగా చూసుకుంటే ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్ వాడడం వల్ల చల్లదనం సమానంగా వ్యాపించడమే కాకుండా ఏసీ ఎక్కువ పని చేయాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది. దీని వలన విద్యుత్ ఖర్చు కూడా తగ్గిపోతుంది. అందువల్ల ఏసీ నడుస్తున్నప్పుడు సీలింగ్ ఫ్యాన్ వాడొచ్చా అనే సందేహం వద్దు. ఇది కేవలం గదిని చల్లగా ఉంచడమే కాకుండా విద్యుత్ ఖర్చు తగ్గించేందుకు కూడా ఉపయోగపడుతుంది.

## అమ్మాయిల ఆరోగ్యానికి తాటి ముంజలు



తాటి ముంజల గురించి పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే ఇవి ప్రతి ఒక్కరికీ సుపరిచితమే. వేసవి వచ్చిందంటే తాటి ముంజల రుచులు చూడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. పోషకాలు పుష్కలంగా ఉండే ముంజలు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇవి వేసవి తాపం నుంచి మనల్ని రక్షించడమే కాకుండా అమ్మాయిల ఆరోగ్యానికి ఎన్నో రెట్టు మంచి చేస్తుంది. వేసవిలో మాత్రమే లభించే తాటి ముంజలు ఇష్టపడని వారుండరు. వేసవి వస్తే వీటిని మార్కెట్‌లలో, రోడ్ల పక్కన ఎక్కడపడితే అక్కడ అమ్ముతుంటారు. ఈ తాటి ముంజల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇవి వేసవి తాపం నుంచి మనల్ని రక్షించడమే కాకుండా శరీరానికి అవసరమైన విటమిన్లను కూడా అందిస్తాయి. ముంజల్లో జింక్, పొటాషియం వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. అందువల్ల వేసవిలో ముంజల్ని తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ సమస్యను కూడా నివారించవచ్చు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి ముంజలు దివ్యౌధంలా పనిచేస్తాయి. రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది. వేసవిలో వచ్చే చర్మ వ్యాధులను నివారించడంలో ముంజలు బలేగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది కడుపు సంబంధిత సమస్యలను కూడా నయం చేస్తుంది. మలబద్ధకం, విరేచనాలు వంటి సమస్యలు ఉన్నవారికి చాలా మంచిది. తాటి ముంజలు తినడం వల్ల పేగు పూతల కూడా నయమవుతుంది. నాలుకపై వచ్చే అల్సర్లను తగ్గించే శక్తి వీటికి ఉంటుంది. వేసవిలో అధికంగా వచ్చే మొటిమలను వదిలించుకోవడానికి, ఆరోగ్యకరమైన జుట్టు, చర్మం కోసం వీటిని తినవచ్చు. తాటి ముంజలు చెమట బొబ్బలు, ఎండ వల్ల కలిగే ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ముంజల రసాన్ని చర్మానికి పూయడం వల్ల చెమటకాయలు త్వరగా తగ్గుతాయి. ముంజలు పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి చాలా మంచిది. శిశువుకు మంచి పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని తినడం వల్ల మహిళల్లో వచ్చే తెల్లబట్ట సమస్య తగ్గుముఖం పడుతుంది.

## నెల రోజుల పాటు టీ తాగడం మానేస్తే...



మన దేశంలో దాదాపు 90 శాతం మందికి ఇష్టమైన వేడి పానీయం టీ. కొంతమందికి ఉదయం నిద్రలేవగానే టీ తాగాలనిపిస్తుంది, మరికొందరు రోజుకు లెక్కలేనన్ని సార్లు టీ తాగుతారు. ఎందుకంటే నికోటిన్ లాంటి మూలకం టీలో ఉంటుంది మరియు పొగాకులో కూడా ఉంటుంది. ప్రజలు దానికి బానిసలవుతారు. టీ కూడా శక్తి మరియు తాజాదనానికి మూలం. దాదాపు ప్రతి ఒక్కరి జీవితంలో టీ ఒక భాగమైంది. చాలా మంది ప్రతిరోజూ ఉదయం మంచం మీద నుండి లేచిన వెంటనే టీ తాగి రోజును మొదలుపెడతారు. అదే సమయంలో, చాలా మంది అల్పాహారం సమయంలో కూడా టీ తాగుతారు. అటువంటి పరిస్థితిలో, చాలా మంది రోజుకు చాలాసార్లు టీ తీసుకుంటారు. చాలా మంది టీకి ఎంతగా బానిసలయ్యారంటే, వారు రోజుకు 3 నుండి 4 సార్లు టీ తాగుతారు. అయితే, టీని అధిక పరిమాణంలో తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. ఒక వ్యక్తి ఒక నెల పాటు టీ తాగడం మానేస్తే ఏం జరుగుతుందో తెలుసుకుందాం..

టీ ప్రియులకు, ఒక నెల పాటు టీ తాగకుండా ఉండటం పెద్ద సవాలుగా ఉంటుంది, కానీ టీ తాగాలనే కోరికను అరికట్టడం వల్ల వారి ఆరోగ్యానికి లెక్కలేనన్ని ప్రయోజనాలు లభిస్తాయి. సాధారణంగా మనం తాగే టీలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కేలరీలు పెరుగుతాయి. ఇది కాకుండా, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, టీలో అధిక చక్కెర జీర్ణవ్యవస్థకు హాని కలిగిస్తుంది. చక్కర కలిపిన టీ తాగడం మానేస్తే , మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీనివల్ల బరువు కూడా తగ్గుతుంది. ఇది మాత్రమే కాదు, ఇది మీకు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను కూడా నివారిస్తుంది. మీరు ఒక నెల పాటు చక్కెర టీ తాగకపోతే, మీ రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి, మీరు తక్కువ చక్కెర తినాలని కోరుకుంటారు, మీరు ఉత్సాహంగా ఉంటారు, మీ దంత ఆరోగ్యం మెరుగుపడుతుంది మీ చర్మం స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది, ఎందుకంటే చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల మొటిమలు వస్తాయి. అయితే, చక్కెరను పూర్తిగా మానేసిన మొదటి కొన్ని రోజుల్లో మీరు అలసట లక్షణాలను అనుభవించవచ్చు. ఒక నెల పాటు స్వీట్ టీని నివారించడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి . స్వీట్ టీ తాగడం వల్ల చర్మంపై దద్దుర్లు, బొబ్బలు వస్తాయి. కాబట్టి, మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి స్వీట్ టీ తాగకపోవడమే మంచిది. టీ తాగే అలవాటును మానుకోవడం వల్ల గుండెల్లో మంట, తలతిరగడం, హృదయ స్పందన రేటులో హెచ్చుతగ్గులు వంటి సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీ చేతులు వణుకుతుంటే టీ తాగడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుంది. అంతేకాకుండా, మీరు టీ తాగడం మానేస్తే, అధిక రక్తపోటు సాధారణమవుతుంది.

# భారత్ భవిష్యత్తుపై రెండు దృక్కోణాలు

తమిళనాడు పాలక పార్టీ నాయకులు, బీజేపీ రాజకీయవేత్తల మధ్య మాటల యుద్ధాన్ని రెండు భాషల (తమిళం, హిందీ) మధ్య పోరాటంగా పత్రికలలో చిత్రిస్తున్నారు. ఈ వర్ణన సరైనదే కానీ, సంపూర్ణమైనది కాదు. విశదంగా చూస్తే అధికార భాషా చర్చ రెండు భిన్న భారత్ భావనలకు ప్రాతినిధ్యం వహిస్తోంది: మొదటి భావన రాజకీయాలలోను, సంస్కృతిలోను వైవిధ్యం, వ్యత్యాసాన్ని స్వాగతించేది కాగా రెండో భావన అవ్యక్త ఆదర్శం 'ప్రమాణీకరణ, సజాతీయత, కేంద్రీకరణ'. తమిళనాడులో హిందీ పట్ల వ్యతిరేకతకు దశాబ్దాల చరిత్ర ఉన్నది. 1937లో మద్రాస్ ప్రెసిడెన్సీలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దశల వారీగానే అయినప్పటికీ పాఠశాలల్లో హిందీ బోధనను తప్పనిసరి చేసింది. ఇందుకు కారకుడు అయిన నాటి మద్రాస్ ప్రధానమంత్రి (ముఖ్యమంత్రికి అప్పటి వాడుక అది) సి.రాజగోపాలాచారి ఆ తరువాత హిందీకి వ్యతిరేకమయ్యారు. 1950వ ఆరంభం నాటికే ఆయన, ఇప్పటి తమిళ రాజకీయవేత్తలవలే, మాతృభాషకు అదనంగా ద్వితీయ భాషనేదైనా బోధించవలసివస్తే అది ఇంగ్లీషే అవ్వాలి కాని, హిందీ కాకూడదని వాదించారు. 1965లో ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి హిందీని దేశవ్యాప్తంగా అధికార భాషగా అమలుపరిచేందుకు ప్రయత్నించారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఆంగ్లంలో కాకుండా హిందీలో జరగాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మద్రాసు రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తాయి. ఆనాడు ఆ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న డీఎంకే హిందీ వ్యతిరేక ఆందోళనను తనకు అనుకూలంగా ఉపయోగించుకుని రాజకీయ లబ్ధి పొందింది. తమిళుల మనోభావాలను గాయపరిచిన హిందీ ఉత్తర్వును శాస్త్రి ఉపసంహరించుకున్నప్పటికీ కాంగ్రెస్ ప్రతిష్ఠకు తీరని విఘాతమేర్పడింది. తమిళనాట దశాబ్దాలుగా ప్రాబల్య పార్టీగా ఉన్న కాంగ్రెస్ 1967లో అధికారాన్ని కోల్పోయింది. తదాది తమిళనాడులో ఏదో ఒక ద్రావిడ పార్టీ మాత్రమే అధికారంలో ఉంటూ వస్తోంది. ఈ చరిత్ర అంతా ఎమ్‌కె స్టాలిన్, ఆయన సలహాదారులకు బాగా తెలుసు. హిందీ పట్ల తీవ్ర వ్యతిరేకత 1960ల్లో ఒక ఆధిపత్య రాజకీయ పార్టీని అధికారం నుంచి కూల్చి వేసినట్టుగానే ఇప్పుడు కూడా ఆ వ్యతిరేకత వర్తమాన ఆధిపత్య పార్టీని దూరంగా ఉంచుతుందనేది వారి సునిశ్చిత విశ్వాసం. తమిళనాడులో రాజకీయంగా విస్తరించి అధికార జయ పతాక నెగురవేసేందుకు బీజేపీ శతవిధాల ప్రయత్నిస్తోంది. నరేంద్ర మోదీ విశేష ప్రచారం కల్పించిన 'కాశీ%-%తమిళ్ సంగమం' కార్యక్రమం, కొత్త పార్లమెంటు భవనంలో 'సెంగోల్' ప్రతిష్ఠాపన, ఒక మాజీ ఐపీఎస్ అధికారిని తమిళనాడులో హిందూత్వ ఉద్ధారకుడుగా నిలబెట్టేందుకు బీజేపీ అగ్రనాయకత్వం వినియోగిస్తున్న శక్తియుక్తులను పరిశీలిస్తే తమిళనాట అధికారాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ ఎంతగా ఆరాటపడుతుందో అర్థమవుతుంది. హిందీ విధింపుపై తమిళనాడు వ్యతిరేకతకు రాజకీయ, సాంస్కృతిక ప్రాతిపదికలు ఉన్నాయి. అయినప్పటికీ మౌలిక రాజ్యాంగ స్ఫూర్తికి అది పూర్తిగా అనుకూలంగా ఉన్నది. 1976 వరకు విద్య రాష్ట్ర జాబితాలోని అంశంగా ఉండేది. అత్యవసర పరిస్థితి కాలంలో దానిని ఉమ్మడి జాబితాలో చేర్చారు. నిరంకుశపాలనలో ఏకపక్షంగా జరిగిన మార్పు అది. ఆ రాజ్యాంగ సవరణ ఆధారంగానే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తాను నిర్దేశించిన విద్యా విధానాన్ని అనుసరించి తీరాలని తమిళనాడును ఒత్తిడి చేస్తోంది. లేనిపక్షంలో నిధులను ఉపసంహరించుకుంటామని బెదిరిస్తోంది. తమిళనాడు వైఖరిని వ్యతిరేకిస్తున్నవారు వివిధ కమిషన్లు సిఫారసు చేసిన త్రిభాషా సూత్రాన్ని ప్రస్తావిస్తున్నారు. పాఠశాల బాలలు మాతృభాష, ఇంగ్లీష్‌తో పాటు మూడో భాషనూ నేర్చుకోవాలని ఆ సూత్రం ప్రతిపాదించింది. అయితే హిందీ రాష్ట్రాలలో మూడో భాషగా సంస్కృతాన్ని మాత్రమే బోధించడం జరుగుతోంది. యూపీ, బిహార్‌ల్లో ప్రభుత్వ పాఠశాలల్లో తమిళం లేదా కన్నడం లేదా బెంగాలీ లేదా మలయాళ భాషను ఎన్నడూ మూడో భాషగా బోధించిన దాఖలాలు లేవు. కనీసం మరాఠీ లేదా గుజరాతీని సైతం బోధించలేదు. ఈ త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు అమలుపరచలేదు. ఉత్తరాది రాష్ట్రాలలో అది ఆచరణలో ఎలా పరిణమించిందన్నది తమిళనాడు అభ్యంతరాలను ధ్రువపరిచింది. జాతీయ సమైక్యతను పెంపొందించడానికి బదులుగా ప్రభుత్వ ప్రాయోజిత హిందీ విస్తరణ వాదానికి త్రిభాషా సూత్రం ఒక అనుద్దేశపూర్వక సాధనమయింది. సరిగ్గా ఈ కారణంగానే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కూడా త్రిభాషాసూత్రాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ విషయమై ప్రధానమంత్రి మౌనంగా ఉన్నప్పటికీ హోం మంత్రి మాత్రం విభిన్న రాష్ట్రాల మధ్య కమ్యూనికేషన్ మాధ్యమంగా హిందీ మాత్రమే ఉండాలని ఉంటుందని పదే పదే ఉద్ఘాటిస్తూ వస్తున్నారు. ఆంగ్లంలో మాట్లాడే భారతీయుల పట్ల తన అయిష్టతను సైతం ఆయన పదే పదే వ్యక్తం చేస్తూనే ఉన్నారు. 1965 నుంచి 2014 దాకా అర్ధ శతాబ్దం పాటు హిందీయేతర రాష్ట్రాలలో హిందీని ప్రోత్సహించేందుకు కేంద్రం శ్రద్ధగా ప్రయత్నించలేదు. అయినప్పటికీ హిందీ దేశ వ్యాప్తంగా వ్యాపించింది. అంతర్ రాష్ట్ర వలసలు, మరీ ముఖ్యంగా సినిమాలు, టీవీ మాధ్యమం ద్వారా ఆ భాషా వ్యాప్తి జరిగింది. బాంబే హిందీ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో ఉపయోగించే హిందీ మృదువైన, వ్యవహారిక హిందుస్థానీయే గానీ ఆకాశవాణి, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలలో ఉపయోగించే సౌలభ్యమూ, సౌందర్యమూ కొరవడిన, మితిమీరిన స్థాయిలో సంస్కృతీకరణ అయిన హిందీ కాదు. మోహన్ భగవత్ ఇటీవల కేరళలో ఒక సమావేశంలో మాట్లాడుతూ హిందువులు ఆంగ్ల భాషను త్యజించాలని కోరారు. ఒకప్పుడు లోహియా వలే ఇప్పుడు ఆరెస్సెస్ అధినేత కడా ఇంగ్లీష్‌ను ఆంగ్ల మానస పుత్రులైన భారతీయుల భాషగా పరిగణిస్తున్నారు. వలసపాలన భావ దాస్యంలో ఉన్నవారు ఆ భాషను ఔదలదాలుస్తున్నారనేది వారి ఆరోపణ. ఇంగ్లీష్ త్వరలోనే భారత్ నుంచి బహిష్కృతమవుతుందని లోహియా భావించారు. ఆయన ఆశించినట్టు జరగ లేదు. ముఖ్యంగా 1990ల నుంచి ఇంగ్లీష్ శీఘ్రగతిన వ్యాప్తి చెందింది. ప్రభుత్వ ప్రాపకం ద్వారా కాకుండా ఇతరేతర రీతుల్లో అది వ్యాప్తి చెందింది. సాఫ్ట్‌వేర్ బూమ్ ఇందుకొక ప్రధాన కారణం. మన ఇంజినీరింగ్ కళాశాలలు అన్నీ ఇంగ్లీష్‌లోనే బోధించడం వల్లే అది సంభవించింది. సామాజిక చలనశీలతకు మార్గంగా, వృత్తిపరమైన పురోగతికి సోపానంగా, విశాల ప్రపంచాన్ని అర్థం చేసుకునేందుకు ఒక ప్రధాన గవాక్షంగా ఆంగ్ల భాష గుర్తింపు, ప్రాధాన్యాన్ని పొందింది. ఆధునిక వృత్తులలోకి ప్రవేశించేందుకు దళితులు ఆంగ్ల భాషను నేర్చుకుని తీరాలని ప్రముఖ మేధావి చంద్రభాన్ ప్రసాద్ చాలా సంవత్సరాలుగా వాదిస్తున్నారు. ఆంగ్ల భాషలో ప్రావీణ్యాలు లేక పోవడం వల్లే ఆధునిక వృత్తులలో దళితుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని ఆయన విశ్వసిస్తున్నారు. 'ఇంగ్లీష్ సివంగి పాలు వంటిది, ఆ పాలను తాగిన వారే గర్జించగలరన్న' అంబేడ్కర్ మాటలను తన వాదనకు మద్దతుగా ఆయన తరచు ఉటంకిస్తుంటారు. మాతృభాషా అభిమానంతో కన్నడ సాహిత్యలోక దిగ్గజాలు పాఠశాలల్లో ఆంగ్ల భాషను బోధించ వద్దని విజ్ఞప్తి చేసినప్పుడు దళిత మేధావులు గర్హిస్తూ ఇలా ప్రతిస్పందించారు: తొలుత మీరు మాకు సంస్కృతాన్ని నిరాకరించారు. ఇప్పుడు ఇంగ్లీష్‌నూ అదే విధంగా నిరాకరిస్తున్నారు. మీ అగ్రకుల ప్రాముఖ్యాన్ని, నిలబెట్టుకునేందుకే మీరు ఇలా చేస్తున్నారు. నరేంద్ర మోదీ అధికారానికి రావడానికి ముందు కాలంలో హిందీ, ఇంగ్లీష్ రెండూ దేశవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందాయి. వ్యాకరణ సమ్మతంగా రాయలేక పోయినప్పటికీ, స్ఫుటంగా మాట్లాడలేకపోయినప్పటికీ ఇప్పుడు చాలా మంది భారతీయులు ఆ రెండిటిలో ఏదో ఒక భాషను గానీ లేదా రెండిటినీ గానీ అర్థం చేసుకోగలుగుతారు. హిందీయేతరులు హిందీని, భారతీయులు ఇంగ్లీష్‌ను ఇలా ఆదరంగా స్వీకరించడమనేది స్వచ్ఛందంగా, స్వతస్సిద్ధంగా జరిగిందని చెప్పి తీరాలి. ఇది దేశ ప్రజలపై రాజకీయంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా ఆరోగ్యకరమైన ప్రభావాన్ని చూపింది. విషాదేమేమిటంటే ఈప్రక్రియ మరింత ప్రగతిశీలంగా ముందుకు సాగకుండా సంఘ్ పరివార్ రాజ్యాధికారాన్ని ఉపయోగించి ఆంగ్లాన్ని అణచివేసి హిందీని సర్వత్రా ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తోంది. హిందువులు మాత్రమే ఈ దేశ సహజ పౌరులు అన్న వారి సంకుచిత విశ్వాసం వల్లే ఇలా వ్యవహరించడం జరుగుతోంది. భాషా రంగంలో జాతీయ సమైక్యతకు హిందీ ఉపయోగపడుతుందని వారు విశ్వసిస్తున్నారు. హిందువులే ఈ దేశ నిజమైన పౌరులు అని చెప్పుతూ భారతీయ ముస్లింలను తులనాడుతూ అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం చేస్తున్న ప్రయత్నాలను ఇదే కాలమ్‌లో గతంలో పలుమార్లు వివరించాను. అయితే నేను తమిళనాడులో ఓటు వేయడం లేదు. కుటుంబ పాలన విషయంలో కాంగ్రెస్‌కు తీసిపోని డీఎంకే పట్ల నాకు అభిమానమూ లేదు, నేను ఆ పార్టీ పక్షపాతినీ కాను. అధికార భాషపై ఘర్షణ రెండు పాలక పార్టీల మధ్య కాదు, అది మన దేశం గురించిన రెండు దృక్కోణాల మధ్య ఘర్షణ.

# కొంటే... కొరివి దయ్యమే!



"భారత్ ఒక సరికొత్త ప్రపంచానికి అలవాటు పడాల్సిన అవసరం ఉంది" ట్రంప్‌ను ఉద్దేశించి విదేశీ వ్యవహా రాల మాజీ కార్యదర్శి ఒకరు అన్న మాట. ఈ కొత్త ప్రపంచం కేవలం ఒప్పందాలు, వ్యాపారాలకు మాత్రమే పరిమితమనీబీ మిత్రులు, శత్రువులు ఎవరూ ఉండరనీ కూడా ఆయన అన్నారు. ఒక దౌత్యవేత్త ఈ అంచనాకు వచ్చారంటే కచ్చితంగా అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ అనూహ్యమైన వ్యక్తిత్వమే కారణమై ఉంటుంది. తేలిగ్గా చెప్పాలంటే... ఈ రోజుల్లో పరిస్థితి నాటకీయంగా మారిపోయింది. కొత్త సంవత్సరంలో యూఎస్‌ఏ తన లావా దేవీలను వేగంగా మొదలు పెట్టేసింది. ఈ ఏకపక్ష ధోరణితో అమెరికా మిత్రులు, శత్రువులు కూడా తమని తాము కాపాడు కునేందుకు దాక్కుండిపోతున్నారు. లేదంటే వ్యక్తిగతంగా ట్రంప్ ముందు ప్రత్యక్షమై ఆయన శీతకన్ను పడకుండా ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండింటి వల్ల కూడా ఏదో అర్థవంతమైన పని జరుగుతుందని ఎవరూ ఆశించడం లేదు. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే... ట్రంప్ ఇప్పుడు అమెరికన్ కంపెనీ 'లాక్‌హీడ్ మార్టిన్ ' తయారు చేసిన ఎఫ్-35 యుద్ధ విమానాలు కొనమని భారత్‌కు చెబుతున్నారు. భారత్‌తో ఉన్న సుమారు 3,500 కోట్ల డాలర్ల వాణిజ్య లోటును భర్తీ చేసుకునేందుకు అన్నమాట. అయితే ఏ అంత ర్జాతీయ ఒప్పందం, వ్యాపారమైనా కేవలం అమ్ముతామంటే సరిపోదు. కొంటున్నామని అవతలి వారు చెప్పాలి. భారత్‌దృష్టి కోణం నుంచి చూస్తే %-% అమెరికా అమ్ముతానూ అంది, మరి కొనదలుచుకుంటే ఆ ఎఫ్%-%35 యుద్ధ విమానాలు ఎలాంటివో పరిశీలించాలి కదా?

**తడిసి మోపెడు ఖర్చు**

రవాణా, గాల్లోంచి సామగ్రి పడవేసే 'డగ్లస్ డీసీ%-%3 డకోటా', 'ఫెయిర్ ఛైల్డ్ ప్యాకెట్ సీ119 జీ' మినహా మరే ఇతర అమెరికా విమానాన్నీ భారతీయ వైమానిక దళం ఇంతవరకు వాడలేదు. 1947 నుంచి చూసినా అమెరికా యుద్ధ విమానం మన వద్ద ఎప్పుడూ లేదు. కాబట్టి అకస్మాత్తుగా ఎఫ్-35లను కొనుగోలు చేయడం అంటే, అది కూడా ట్రంప్ మాటపై ఆధారపడి అంటే... కొంచెం అనుమానంగా చూడాల్సిన వ్యవహారమే! అమెరికా, భారత్‌ల మధ్య సంబంధాలు, చరిత్ర లను పరిగణనలోకి తీసుకుంటే ఇలా చూడటం మరీ ముఖ్య మవుతుంది. ఒక విషయమైతే స్పష్టం. భారత్ వంటి అతిపెద్ద దేశంలో వైమానిక దళం ఒక్క రోజులో సిద్ధం కాదు. వైమానిక దళాన్ని నిర్మించడం అంత తేలికైన వ్యవహారమూ కాదు. భారీ పెట్టు బడులు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, రిస్క్ తీసుకో గలిగిన తెగువ, సుశిక్షితులైన సిబ్బంది అవసరం. 'జేన్ ్స ఆల్ ద వరల్డ్స్ ఎయిర్ క్రాఫ్ట్' మ్యాగజైన్‌ప్రకారం... ఎఫ్-35 యుద్ధ విమానాలకు (ఐదో తరం, బహుళార్థక, స్టెల్త్ రకం) ఆర్డర్ పెట్టిన తరువాత మొదటి విమానం అందేందుకు 15 ఏళ్లు పడుతుంది! ఇంకో విషయం - భారత్ ఏ రోజు కూడా లాక్ హీడ్ తయారు చేసే యుద్ధ విమానపు కొనుగోలుదారుగా కానీ, అమెరికా పారిశ్రామిక భాగస్వామిగా కానీ లేదు. నిజానికి ఎఫ్-35 యుద్ధ విమానాలు హైటెక్ పాశ్చాత్య దేశాల కోసం, అమెరికా రక్షణకు, సెక్యూరిటీ భాగస్వాములైన ఇతర దేశాల కోసం ఉద్దేశించినవి. 1996లో ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, ఇజ్రాయెల్, సింగపూర్, స్పెయిన్ , స్వీడన్ లకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. ఎఫ్-35లు ఖరీదైనవని అప్పుడే అర్థమైపోయింది (ట్రంప్ సుంకాల తీరుతో తాజాగా నాటో దేశాలు కూడా వీటి కొనుగోలు గురించి పునరాలోచనలో పడ్డాయి). ముందుగా యూకేతో కలిసి పనిచేయాలని, పది శాతం ఖర్చులు ఆ దేశం భరించాలని యూఎస్‌తో ఒప్పందం జరిగింది. ఇటలీ, నెదర్లాండ్స్ చెరి ఐదు శాతం ఖర్చులు భరించేలా ఒప్పందాలు కుదిరాయి. మూడో దశలో డెన్మార్క్, నార్వే... 1%-%2 శాతం ఖర్చులు భరించేలా భాగస్వాములైనాయి. అనంతరం, ఆస్ట్రేలియా, కెనడా, టర్కీ తమ ఖర్చు తామే భరించేలా చేరాయి. 2012-13 నాటి 'జేన్ ్స ఆల్ ద వరల్డ్స్ ఎయిర్‌క్రాఫ్ట్' పత్రికను చూస్తే ఒక్కో ఎఫ్-35ఎ యుద్ధ విమానం ఖరీదు సుమారు 3.73 కోట్ల డాలర్లు. 2017 నాటికి ఇది 9.43 కోట్ల డాలర్లకు చేరుకుంది. ఇప్పుడు సుమారు పది కోట్ల డాలర్ల పైమాటే (రూ.860 కోట్లు). మారకం విలువలు, రూపాయి బలహీనపడటం వంటివి కూడా పరిగణనలోకి తీసుకుంటే ఎఫ్-35ల కొనుగోలు భారత్ ఖజానాకు భారీగా కన్నమేసేదే! ఇంత భారీ ఖర్చు కచ్చితంగా రాజకీయంగానూ సంచలనంసృష్టిస్తుంది. దీంతోపాటే ఎఫ్-35 యుద్ధ విమానాలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞాన సంబంధిత సమస్యలు చాలానే ఉన్నాయి. అమెరికాలోనూ దీని గురించి వివాదాలు ఉన్నాయి. సమస్యలు ఒకవైపు, ఎప్పటికప్పుడు పెరిగిపోయే ఖర్చులు ఇంకోవైపు ఈ యుద్ధ విమానపు కొనుగోలుపై సందేహాలు లేవనెత్తుతున్నాయి. ఆర్థికాంశాలు, సాంకేతిక పరిజ్ఞాన అంశాలూ కాసేపు పక్కన పెడదాం. యుద్ధ విమానం భద్రత కూడా ఇక్కడ ప్రశ్నా ర్థకమే. 2010 అక్టోబరులో ఇలాంటి ఒక సమస్యను గుర్తించారు. విమానం ఎగురుతూండగానే ఎలాంటి ఆదేశాలూ లేకుండానే ఇంజిన్ ఆఫ్ అయ్యేందుకు వీలు కల్పించే ఓ సాఫ్ట్ వేర్ సమస్య తలెత్తింది. అప్పట్లో ఎడ్వర్డ్స్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఈ విమానాలను కొంత సమయం పాటు నిలిపివేశారు కూడా! పదిహేనేళ్లు దాటిపోతున్నా ఇప్పటికీ ఈ యుద్ధ విమానం ప్రయాణిస్తూండగా సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి. 2014 జూన్ , జూలైల్లో ఎగ్లిన్ ఎయిర్‌ఫోర్స్ స్థావరం వద్ద కొన్నింటిలో ఇంజిన్ వైఫల్యం చోటు చేసుకుంది. ఈ ఘటన తరువాత వాటి వాడకాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. కనుక అలాంటి విమానాలను కొని, కొరివితో తలగోక్కునే పరిస్థితిని భారత్ తెచ్చు కోదనే ఆశిద్దాం!

# సుంకాలపై సమష్టి పోరాటం





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ షేక్ స్పియర్‌ను చదివారో లేదో గాని ఆ మహాకవి మాటలలోని సత్యాన్ని బాగానే గ్రహించారు: 'స్నేహంలో చిత్తశుద్ధిలేని ముఖస్తుతి ఉన్నది'. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయిన తన స్నేహితుడు డోనాల్డ్ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తిన మోదీ వలసలు, వీసాలు, వాణిజ్య సమతుల్యత, సుంకాలు, అణు ఇంధనం, దక్షిణ చైనా సముద్రం, బ్రిక్స్, క్వాడ్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం మొదలైన అంశాలపై స్వదేశానికి అనుకూలంగా ట్రంప్‌తో సంప్రతింపులు జరపగలననే ఆశాభావంతో ఉన్నారు. అధ్యక్షుడు ట్రంప్ నాలుగు సంవత్సరాలు అధికారంలో ఉంటారు. అంతకు మించి ఉండరు. ప్రధానమంత్రి నరేంద్రీ మోదీ మూడో పదవీ కాలం ఇంకా నాలుగు సంవత్సరాలు ఉన్నది. మరోసారి కూడా ప్రధానమంత్రి కావాలని ఆయన ఆశిస్తున్నారని చెప్పవచ్చు. అయితే నాలుగు సంవత్సరాల ఉమ్మడి వ్యవధిలో సమస్యలు అన్నిటినీ పరిష్కరించడం సాధ్యం కాదన్నది స్పష్టం. రాబోయే అమెరికా ప్రభుత్వం రిపబ్లికన్ పార్టీది అయినా, డెమొక్రాటిక్ పార్టీది అయినా ట్రంప్ విధానాలను కొనసాగించక పోవచ్చు. ఈ సంభావ్య పరిణామమే భారత్‌కు మొదటి పాఠం కావాలి. ప్రభుత్వాధినేతల మధ్య వ్యక్తిగత స్నేహ సంబంధాలకు అతీతంగా పరిస్థితులను సమగ్రంగా చూడాలి. ట్రంప్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ఆయనకు ఒక స్నేహితుడు ఎప్పుడు శత్రువు అవుతాడో, ఒక శత్రువు ఎప్పుడు మిత్రుడు అవుతాడో ఎవరూ చెప్పలేరు. పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రధాని మోదీ ఘనంగా ప్రశంసించారు. ఆయన వినమ్రతను, కష్టాల నుంచి బయటపడగల శక్తిని బాగా మెచ్చుకున్నారు. ద్వితీయ పర్యాయం అధ్యక్ష పదవీ కాలంలో సాధించాల్సిన లక్ష్యాల విషయమై ట్రంప్ మొదటిసారి కంటే బాగా సన్నద్ధమయ్యారని మోదీ అన్నారు. ఆయనకొక మార్గదర్శక ప్రణాళిక ఉన్నదని, వేసే ప్రతి అడుగు లక్ష్య పరిపూర్తికి తోడ్పడేదిగా ఉంటుందని మోదీ అన్నారు. మోదీ ఇంకా ఇలా అన్నారు: 'తాను నిర్దేశించిన లక్ష్యాలను సాధించగల శక్తిమంతమైన పాలనాదక్షుల బృందానికి బాధ్యతలు అప్పగించారు. సమర్థులైన ఆ అధికారులు అధ్యక్షుడు ట్రంప్ దార్శనికతను అమలుపరచగలరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను'. అమెరికా ప్రజలు అందరూ ఈ ప్రశంసతో ఏకీభవించకపోవచ్చు. సెనేటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు అందరూ ఆయా ప్రభుత్వ విభాగాలకు ట్రంప్ ఎంపిక చేసుకున్న అధికారులు అందరూ శక్తి మంతులని, పాలనా దక్షులని భావించడం లేదు. ట్రంప్ దార్శనికత అమెరికాకు గానీ, ప్రపంచానికిగానీ శ్రేయస్సును సమకూర్చేదని అమెరికా ప్రజలు అందరూ భావించడం లేదు. డోనాల్డ్ ట్రంప్ తన దార్శనికతను అమలుపరచడమనేది భారత్‌కు శుభవార్త కాబోదు. తన లక్ష్యాల పరిపూర్తిలో ట్రంప్ సఫలమయితే దాని పర్యవసానాలు భారత్‌కు ఎలా ఉంటాయో చూద్దాం: సరైన పత్రాలు లేకుండా అమెరికాకు వలస వెళ్లిన భారతీయులు (దాదాపు 7 లక్షల మంది అని అంచనా) దాదాపుగా అందరినీ తిరిగి భారత్‌కు పంపించి వేస్తారుబీ అమెరికాలో గ్రీన్‌కార్డ్ ఉన్న భారతీయులకు అమెరికా శాశ్వత పౌరసత్వాన్ని నిరాకరించే అవకాశమున్నదిబీ విద్యార్థులు, వృత్తి నిపుణులకు జారీ చేసే హెచ్ 1బి వీసాల జారీని గణనీయంగా తగ్గించివేస్తారుబీ హార్లే డేవిడ్‌సన్ బైక్‌లు, భౌర్బన్ విస్కీ, జీన్స్, ఇతర అమెరికన్ సరుకులపై దిగుమతి సుంకాలను తగ్గించడం భారత్‌కు అనివార్యమవుతుందిబీ భారత్ నుంచి అల్యూమినియం, ఉక్కు ఎగుమతులు, బహుశా ఇంకా ఇతర భారతీయ సరుకులపై అమెరికా భారీ స్థాయిలో సుంకాలు విధించే అవకాశమున్నదిబీ భారత్‌లో ఉద్యోగాలను సృష్టించే పరిశ్రమలను నెలకొల్పకుండా అమెరికన్ ప్రైవేట్ పెట్టుబడులను నిరుత్సాహపరుస్తారు. అంతర్జాతీయ సంబంధాలలో ట్రంప్ పోకడల విషయాన్ని చూద్దాం. పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటే నరేంద్ర మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? ఆ సముద్ర మార్గంలో భారత్, ఇతర దేశాల ఓడల రాకపోకలకు అనుమతించినంతవరకు ఎవరూ నిరసన తెలుపకపోవచ్చు. అయితే పనామా కాలువను అమెరికా తన నియంత్రణలోకి తీసుకోవడమనేది నిస్సందేహంగా ఒక దురాక్రమణే. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమే. గ్రీన్‌ల్యాండ్‌ను ఏదో ఒక విధంగా అమెరికా స్వాయత్తం చేసుకుంటే మోదీ ఏ విధంగా ప్రతిస్పందిస్తారు? గ్రీన్‌ల్యాండ్ మనకు సుదూరంలో ఉన్న దీవి కనుక, అమెరికా చర్యకు మనం ఆందోళనపడవలసిన అవసరం లేదని భారత్ భావిస్తుందా? కొన్ని 'దురాక్రమణలను' క్షమించవచ్చుగానీ రష్యా మరిన్ని ఉక్రెయిన్ ప్రాంతాలను, తైవాన్‌ను చైనా స్వాధీనం చేసుకుంటే భారత్ ఏ విధంగా ప్రతిస్పందిస్తుంది? ఆక్సాయిచిన్, అరుణాచల్‌ప్రదేశ్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు చైనా ప్రయత్నిస్తేనో?! భారత్, చైనాల మధ్య యుద్ధం తప్పక సంభవిస్తుంది. ఆ యుద్ధంలో మనకు మద్దతుగా ఏ దేశం నిలబడుతుంది? ఆధునిక దౌత్యం వ్యక్తిగత స్నేహాలను మించిన వ్యవహారం. డెమొక్రాటిక్ పార్టీతో నెలకొల్పుకున్న స్నేహ సంబంధాలను వదులుకుని ట్రంప్ పార్టీకి మోదీ మళ్లీ ప్రాధాన్యమిస్తారా? ఏది ఏమైనా జనవరి 20, 2029 తరువాత ట్రంప్ అధికారంలో ఉండరు. తదుపరి అధ్యక్షుడు డెమొక్రాటిక్ పార్టీకి చెందిన నాయకుడు కావచ్చు. గత పది సంవత్సరాలుగా దేశీయ పరిశ్రమల సంరక్షణ విధానానికి నరేంద్ర మోదీ ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. ఆయన దాన్ని ఘనంగా ఆత్మనిర్భరత అని చాటుతున్నారు. తన స్నేహితుడు డాక్టర్ అర్వింద్ పనాగరియాతో సహా పలువురు ఆర్థికవేత్తల విజ్ఞతాపూర్వక సలహాలు, సూచనలను పెడచెవిని పెట్టి మోదీ ప్రభుత్వం 500కు పైగా సరుకుల దిగుమతులపై సుంకాలు, సుంకాలేతర చర్యలు చేపట్టింది. భారతీయ సరుకులపై అమెరికా వసూలు చేస్తున్న అధిక సుంకాలపై మోదీ నిరసన తెలిపినప్పుడు ఆయన ఆక్షేపణలను ట్రంప్ మహాశయుడు పూర్తిగా కొట్టివేశాడు. ఏప్రిల్ 2, 2025 నుంచి పూర్తి స్థాయిలో సుంకాల సమరాన్ని ప్రారంభించేందుకు ట్రంప్ ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ట్రంప్‌తో మోదీ దోస్తీ, ముఖ ప్రీతి మాటలు బాగానే ఉన్నాయి గానీ, ట్రంప్ సుంకాల సమరం నుంచి ఇండియాను మినహాయించడానికి అవి తోడ్పడుతాయా? ట్రంప్ విధించే ప్రతీకార సుంకాలను భారత్ ప్రతిఘటిస్తుందా? సూత్రబద్ధ చర్చలు, సంప్రదింపులే దౌత్యానికి హృదయం వంటివి. ముఖస్తుతి మాటలు ఎంతమాత్రం దౌత్య వ్యవహారం కాబోవు. ఆచరణాత్మక వైఖరి నిండుగా ఉన్న ఫ్రిడ్రిచ్ మెర్జ్ (కాబోయే జర్మన్ ఛాన్సలర్), ట్రంప్ విసురుతున్న సవాళ్లకు దీటుగా ప్రతిస్పందిస్తున్న కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, 27 యూరోపియన్ యూనియన్ దేశాలను సంఘటితం చేసిన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ తెయెన్‌లు అంతర్జాతీయ చట్టాలు, ఒడంబడికలను విచక్షణారహితంగా ఉల్లంఘించకుండా ట్రంప్‌ను అడ్డుకోవడంలో విజయం సాధించే అవకాశమున్నది. న్యాయ నియమాల ప్రాతిపదికన పోరాడేవారి పక్షాన భారత్ నిలబడి తీరాలి.

### బంగారం, వెండి కొంటున్నారా

# ఈ రేట్లు తెలుసుకుని వెళ్లండి



దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం, వెండి ధరలు పైపైకి చేరుతున్నాయి. దీంతో వీటిని కొనుగోలు చేయాలంటేనే సామాన్యులు ఆలోచించాల్సి వస్తుంది. అయితే నేటి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం.బంగారం, వెండి కొంటున్నారా ఈ రేట్లు తెలుసుకుని వెళ్లండి.రోజు మీరు బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే ఓసారి రేట్లను తెలుసుకుని వెళ్లండి మరి. ఎందుకంటే వీటి ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. కొనుగోలు చేయాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం ఉదయం 6.15 గంటలకు ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,540గా ఉండగా, 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 80,620 స్థాయికి చేరుకుంది.మరోవైపు హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87,390కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 80,110గా ఉంది. ఇక వెండి రేటు విషయానికి వస్తే హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 97,400గా ఉంది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి ధరల వివరాలను ఇక్కడ చుద్దాం.

### దేశంలో ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)

చెన్నైలో రూ. 87,390, రూ. 80,110
వడోదరలో రూ. 87,440, రూ. 80,160
ఢిల్లీలో రూ. 87,540, రూ. 80,620
ముంబైలో రూ. 87,390, రూ. 80,110
విజయవాడలో రూ. 87,390, రూ. 80,110
హైదరాబాద్‌లో రూ. 87,390, రూ. 80,110
కేరళలో రూ. 87,390, రూ. 80,110
బెంగళూరులో రూ. 87,390, రూ. 80,110
కోల్‌కతాలో రూ. 87,390, రూ. 80,110
పూణేలో రూ. 87,390, రూ. 80,110

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.


## ఉపాధి కల్పనలో హైదరాబాద్ యునికార్న్‌లు టాప్




ఉపాధి కల్పనలో హైదరాబాద్ యునికార్న్‌లు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా పని చేస్తున్న యునికార్న్‌లు జనవరి నెలలో ఉద్యోగ నియామకాల్లో 25% వృద్ధిని సాధించాయి. ఉపాధి కల్పనలో ఉపాధి కల్పనలో హైదరాబాద్ యునికార్న్‌లు టాప్ .ఉపాధి కల్పనలో హైదరాబాద్ యునికార్న్‌లు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా పని చేస్తున్న యునికార్న్‌లు జనవరి నెలలో ఉద్యోగ నియామకాల్లో 25% వృద్ధిని సాధించాయి. ఉపాధి కల్పనలో 74% వృద్ధితో హైదరాబాద్ యునికార్న్‌లు అగ్రస్థానంలో ఉండగా 60% వృద్ధితో చెన్నై రెండో స్థానంలో ఉంది. జనవరి నెలలో నియామకాల ధోరణిపై నౌకరి జాబ్‌స్పీక్ ఇండెక్స్ ఈ విషయాలు ధ్రువీకరించింది. అయితే ఐటీ రంగం మొత్తాన్ని పరిగణనలోకి తీసుకున్నట్టయితే నియామకాల్లో -1% తగ్గుదలతో ఫ్లాట్‌గా ఉంది. రంగాలవారీగా చూసినట్టయితే ఎఫ్ఎంసీజీ 16%, బీమా 15%, ఫార్మా 11% వృద్ధిని నమోదు చేశాయి. ఫ్రెషర్ల నియామకం 3% పెరిగి నిలకడగా ఉంది. రిటైల్ రంగం దీర్ఘకాలిక ప్రతికూల ధోరణి నుంచి బయటపడి నియామకాల్లో 1% వృద్ధిని నమోదు చేసింది. బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సీఆర్ వంటి కీలక మార్కెట్లు ఇందుకు దోహదపడ్డాయి. ప్రధానంగా మిడ్ లెవెల్ ఉద్యోగ నియామకాలు జోరుగా సాగాయని ఆ నివేదిక తెలిపింది.మూడింట రెండొంతుల పన్ను రిటర్నుల్లో చెల్లింపులు నిల్లు


## మూడింట రెండొంతుల పన్ను రిటర్నుల్లో చెల్లింపులు నిల్లు

**ఆదాయం పన్ను (ఐటీ) రిటర్న్‌లు సమర్పించే వారిలో మూడింట రెండొంతుల మంది చెల్లించిన పన్ను సున్నా అని కేంద్రం వెల్లడించింది. వీరి సంఖ్య 2019-20 ఆర్థికతో పోలిస్తే**




ఆదాయం పన్ను (ఐటీ) రిటర్న్‌లు సమర్పించే వారిలో మూడింట రెండొంతుల మంది చెల్లించిన పన్ను సున్నా అని కేంద్రం వెల్లడించింది. వీరి సంఖ్య 2019-20 ఆర్థికతో పోలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరం నాటికి దాదాపు రెట్టింపైంది. లోక్‌సభలో పన్ను చెల్లింపుదారులపై అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖిత పూర్వకంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మంత్రి సమర్పించిన డేటా ప్రకారం.. 2019-20లో 6.48 కోట్ల మంది ఐటీ రిటర్న్‌లు సమర్పించగా.. అందులో సున్నా పన్ను బకాయితో దాఖలైన రిటర్నులు 2.9 కోట్లు. అంటే మొత్తం రిటర్న్‌ల్లో 44.75 శాతానికి సమానం. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 31 నాటికి 8.39 కోట్ల మంది రిటర్న్‌లు ఫైల్ చేశారు. అందులో 5.58 కోట్ల(66.5 శాతం) మంది సున్నా పన్ను బకాయితో రిటర్న్‌లు సమర్పించినట్లు మంత్రి తెలిపారు.

# మార్కెట్లోకి నిషేధిత చైనా యాప్స్.. ఎంతకు తెగించార్రా




చైనా వాళ్ల ఫోకస్ ఎక్కువగా ఇండియాపైనే ఉంటుందని చెప్పవచ్చు. భారతీయులు వినియోగించే అనేక రకాల యాప్స్ సహా ఉత్పత్తులపై వ్యాపారాలు చేస్తూ దోచేస్తుంటారు. ఈ క్రమంలో భారత్ బ్యాన్ చేసిన పలు చైనా యాప్స్ మళ్లీ మార్కెట్లోకి వచ్చాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.చైనా టార్గెట్ ప్రధానంగా భారత్‌పైనే ఉంటుంది. చైనా మాంజా నుంచి మొదలుకుని బొమ్మలు, పలు రకాల యాప్స్ పేరుతో ఇండియాలోకి ప్రవేశించి దోచేకునేందుకు ప్లాన్ చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఇప్పటికే నిషేధించిన చైనా యాప్స్ మళ్లీ భారత మార్కెట్లోకి వచ్చాయి. అయితే 2020లో భారతదేశం భద్రతా ఆందోళనల కారణంగా దాదాపు 267 చైనీస్ యాప్‌లను నిషేధించింది. గల్వాన్ లోయలో చైనా భారత సరిహద్దు ఘర్షణ తర్వాత, దేశంలోని భద్రతా పరిస్థితులు బలహీనమైనాయని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. తర్వాత అనేక రోజులు ఈ యాప్స్ కనిపించకుండా పోయాయి.

**రూపాన్ని మార్చుకుని..**

అయితే తాజాగా వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఈ యాప్‌లు వాటి అసలు రూపాన్ని మార్చుకుని, వేర్వేరు పేర్లతో తిరిగి మార్కెట్‌లో ప్రవేశించాయి. ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో గతంలో నిషేధంలో ఉన్న దాదాపు 36 యాప్‌లు ప్రస్తుతం డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్‌లు కొన్ని అంగీకరించిన మార్పులతో తిరిగి రావడంతోపాటు వాటి అసలు గుర్తింపు, లోగో, బ్రాండింగ్, యాజమాన్యాన్ని మార్చుకున్నాయి. గేమింగ్, షాపింగ్, వినోదం, ఫైల్ షేరింగ్, కంటెంట్ సృష్టి వంటి విభాగాల్లో ఈ యాప్‌లు అందుబాటులో ఉన్నాయి.

**భారతదేశంలోకి తిరిగి వచ్చిన ముఖ్యమైన యాప్‌లు**

ఫైల్ షేరింగ్ సర్వీస్ యాప్. ఇది యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉంది. కానీ ఇప్పటికీ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో లేదు.ఈ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాంలో టీవీ కంటెంట్ ఉండగా, ఇప్పుడు గుర్తింపు మార్చుకోకుండా పనిచేస్తుంది.ప్రముఖ షాపింగ్ యాప్ ఇప్పుడు కనిపిస్తోంది. ఇది ముందుగా ఉన్న విధంగా పనిచేస్తుంది.ప్రముఖ డేటింగ్ యాప్, ఇప్పుడు రీబ్రాండ్ చేసుకుంది

**షీన్ రీ బ్రాండింగ్**

షీన్ ప్రఖ్యాత ఫ్యాషన్ రిటైలర్. ఇది తిరిగి భారత్‌లోకి వచ్చి, రిలయన్స్‌తో లైసెన్సింగ్ ఒప్పందం చేసుకోవడంతో తన స్థానాన్ని ధృవీకరించుకుంది. భారత ప్రభుత్వ అంగీకారంతో షీన్ అన్ని వినియోగదారుల డేటా ఇప్పుడు భారత్‌లోనే నిల్వ చేయబడుతుంది. చైనీస్ సంస్థకు ఎటువంటి యాక్సెస్ ఉండదు.

**ఇతర యాప్‌లు, క్లోన్‌లు**

నిషేధించబడిన యాప్‌ల క్లోన్ వెర్షన్‌లు కూడా కొన్ని సందర్భాల్లో తిరిగి వచ్చినట్లు గుర్తించబడింది. ఈ తరహా మార్పులతో కొన్ని యాప్‌లు చిన్న సవరణలతో తిరిగి మార్కెట్‌లో ప్రవేశించాయి. ఉదాహరణకు 2020లో నిషేధించబడింది. కానీ 2021లో దక్షిణ కొరియా క్రాఫ్టన్ క్రింద తిరిగి వచ్చింది. ఈ వెర్షన్ కూడా 2022లో మరో నిషేధాన్ని ఎదుర్కొంది. కానీ భద్రతా ప్రమాణాల ప్రకారం 2023లో పునరుద్ధరించబడింది.

**అమలు చేయడం కష్టమా..**

ప్రభుత్వం ఈ యాప్‌లను నిషేధించడానికి చర్యలు తీసుకున్నప్పటికీ, వాటి అసలు రూపాన్ని మారుస్తూ, విడివిడిగా పలు రకాల పేర్లతో ప్రత్యామ్నాయ వెర్షన్‌లు, క్లోన్‌ల ద్వారా మళ్లీ మార్కెట్లోకి వస్తున్నాయి. దీంతో ఈ యాప్‌లను నిషేధించడం కష్టమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాదు ప్రభుత్వం పలు చైనా యాప్స్‌కి పర్మిషన్ ఇచ్చిందా అని కూడా ప్రశ్నిస్తున్నారు.

# ఎల్ అండ్ టీ చైర్మన్ వివాదాస్పద వ్యాఖ్యలు



"ఇంట్లో కూర్చుని ఎంతసేపని భార్యని చూస్తూ ఉంటారు?.. ఇంట్లో కంటే ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని మీ భార్యకు చెప్పండి. వారానికి 90 గంటలు పనిచేయండి.నేను ఆదివారాలు కూడా పనిచేస్తున్నా.. ఆరోజు మీతో పని చేయించలేక పోతున్నందుకు బాధపడుతున్నా. అలా చేయించగలిగితే నాకు చాలా హ్యాపీ" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన లార్సెన్ టూబ్రో చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు.మంగళవారం చెన్నైలో జరిగిన మిస్టిక్ సౌత్ గ్లోబల్ లింకేజెస్ సమ్మిట్ 2025లో సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ.. సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిర్మాణ పరిశ్రమకు కార్మికుల కొరత ఏర్పడుతోంది. భారతదేశంలో కార్మికులు పనిచేయడానికి ఇష్టపడటం లేదు. ప్రభుత్వం అందించే కొన్ని పథకాల కారణంగా.. కార్మికుల ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, బహుశా ఈ కారణంగానే వారు పనిచేయడానికి ఇష్టపడటం లేదని అన్నారు.కార్మికుల కొరత భారతదేశ మౌలిక సదుపాయాల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది. ఎల్ అండ్ టీ సంస్థకు 4 లక్షల మంది కార్మికులు అవసరం. కానీ అవసరమైన మేర కార్మికులు లభించడం లేదు. అంతే కాకుండా ద్రవ్యోల్బణం కారణంగా.. కార్మికుల వేతనాలను కూడా సవరించాల్సిన అవసరం ఉందని సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు.కార్మికులలో మాత్రమే కాకుండా.. ఉద్యోగులలో కూడా అదే ధోరణి ఉందని సుబ్రమణ్యన్ అన్నారు. నేను ఎల్ అండ్ టీ కంపెనీలో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరినప్పుడు.. మా బాస్ ఢిల్లీలో పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. దానికి నేను ఒకే చెప్పాను. కానీ ఇప్పుడు ఎవరికైనా ఢిల్లీలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని చెబితే ఉద్యోగాన్నే వదిలేసి వెళ్ళిపోతారు అని అన్నారు.

90 గంటల పనిపై చర్చ

వారానికి 90 గంటలు, ఆదివారాలు కూడా పనిచేయాలని చెప్పిన సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు గతంలో చర్చకు దారితీశాయి. దీనిపై ఆదార్ పూనవాలా, ఆనంద్ మహీంద్రా, ఐటీసీ సంజీవ్ పూరి వంటి దిగ్గజ పారిశ్రామిక వేత్తలు స్పందిస్తూ.. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి వివరించారు.గరిష్ట పని గంటలను వారానికి 70 లేదా 90 గంటలకు పెంచే ప్రతిపాదనను పార్లమెంటుకు కూడా చేరింది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేలో వారానికి 60 గంటలకు పైగా పని చేయడం వల్ల.. ఆరోగ్యం దెబ్బ తింటుందని, ప్రతికూల ప్రభావాలు ఎదురవుతాయని వెల్లడించారు. రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సేపు పనిచేస్తే.. శారీరక, మానసిక సమస్యలు ఎదురవుతాయని ఒక సర్వేలో కూడా తెలిసింది.

# పాత - కొత్త పన్ను విధానం: ఎప్పుడు ఏది ఎంచుకోవాలంటే




యూనియన్ బడ్జెట్ 2025లో కేంద్రమంత్రి 'నిర్మలా సీతారామన్' మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే విధంగా కొత్త ఆదాయపు పన్ను విధానంలో కొన్ని ప్రధాన మార్పులను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగానే ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ.4 లక్షలకు పెంచాలని ప్రతిపాదించారు. సెక్షన్ 87కింద రాయితీ కోసం ఆదాయ పరిమితిని రూ.12 లక్షలకు పెంచారు.నూతన విధానంలో కొత్త శ్లాబుల ప్రకారం మొదటి రూ.4 లక్షల్లోపు ఆదాయం ఉంటే పన్ను పరిధిలోకి రారు. స్టాండర్డ్ డిడక్షన్‌తో కలిపి చూసుకుంటే రూ.12.75 లక్షల ఆదాయం దాటని వేతన జీవులు, పెన్షనర్లు పన్ను చెల్లించక్కర్లేదు. రూ.4-12లక్షల ఆదాయంపై సెక్షన్ 87ఏ కింద రిబేట్ అమల్లో ఉంది. దీనికి రూ.75వేల స్టాండర్డ్ డిడక్షన్ అదనం. అంటే మొత్తంగా రూ.12,75,000 లక్షల ఆదాయం వరకు పన్ను చెల్లించక్కర్లేదు. వార్షిక ఆదాయం రూ. 12.75 లక్షల కంటే ఎక్కువ ఉంటే.. పాత పన్ను విధానం ఎందుకోవాలా? కొత్త పన్ను విధానం ఎంచుకోవాలా అని కొంత తికమకపడే అవకాశం ఉంటుంది. ఇక్కడ ఎప్పుడు ఏ పన్ను విధానం ఎందుకోవాలో పరిశీలిద్దాం.

**కొత్త పన్ను విధానం ఎప్పుడు ఎందుకోవాలంటే..**

ప్రావిడెంట్ ఫండ్, పీపీఎఫ్, జీవిత బీమా, లేదా హౌసింగ్ లోన్ ప్రిన్సిపల్ తిరిగి చెల్లింపు వంటివి) లేదా సెక్షన్ 80డీ (మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం) కింద మినహాయింపులు ఉండవు.మీరు భారీ తగ్గింపులను క్లెయిమ్ చేయకపోతే.. కొత్త పన్ను విధానం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది వివరణాత్మక డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా తక్కువ పన్ను రేట్లను అందిస్తుంది.

**మీరు పాత పన్ను విధానం ఎప్పుడు ఎంపిక చేసుకోవాలంటే..**

అధిక తగ్గింపులను క్లెయిమ్ చేయగల వ్యక్తులకు పాత పన్ను విధానం మరింత అనుకూలంగా ఉంటుంది. ఇందులో.. సెక్షన్ 80సీ కింద పీఎఫ్, పీపీఎఫ్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు, హోమ్ లోన్ చెల్లింపు మొదలైనవి మాత్రమే కాకుండా.. సెక్షన్ 80డీ కింద వ్యక్తిగత కుటుంబ సభ్యులకు మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలు, హోమ్ రెంట్ అలవెన్స్ , లీవ్ ట్రావెల్ అలవెన్స్ వంటివి కూడా ఉన్నాయి. పన్ను చెల్లింపుదారులు ఈ తగ్గింపులను గరిష్టంగా పెంచుకుంటే, వారి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

**కొత్త పన్ను విధానంలో శ్లాబులు**

రూ.0-4 లక్షలు - సున్నా
రూ.4-8 లక్షలు - 5 శాతం
రూ.8-12 లక్షలు - 10 శాతం
రూ.12-16 లక్షలు - 15 శాతం
రూ.16-20 లక్షలు - 20 శాతం
రూ.20-24 లక్షలు - 25 శాతం
రూ.24 లక్షల పైన 30 శాతం

**పాత పన్ను విధానంలో పన్ను శ్లాబులు**

రూ.2,50,001 - రూ.5,00,000 - 5 శాతం
రూ.5,00,000 నుంచి రూ. 10,00,000 - 20 శాతం
రూ.10,00,000 ఆపైన - 30 శాతం

# ఎప్పుడు, ఎలా చనిపోతారో చెప్పే డెత్ క్లాక్: దీని గురించి తెలుసా?

మనిషి పుట్టుక, చావు అనేది దైవాధీనాలు. అంటే మనిషి ఎప్పుడు పుడతాడు, ఎప్పుడు చనిపోతాడు అనేది దేవుని చేతుల్లోనే ఉంటాయంటారు. అయితే 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డెత్ క్లాక్' మనిషి ఎప్పుడు చనిపోతాడో చెప్పేస్తానంటోంది. ఇంతకీ ఇదెలా సాధ్యం?.. ఏఐ చెప్పింది నిజమవుతుందా? అనే విషయాలు పరిశీలిద్దాం.డెత్ క్లాక్ అనే ఫ్రీ వెబ్‌సైట్.. ఒక వ్యక్తి వయసు, అతని బాడీ ఇండెక్స్, ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం, ధూమపానం, మద్యపానం అలవాట్లు, అతడు ఎలాంటి ప్రాంతంలో నివసిస్తున్నాడు అనే వాటిని ఆధారంగా చేసుకుని ఎప్పుడు, ఎలా చనిపోతాడో చెబుతోంది. అంటే మనం ఇచ్చే సమాచారం ఆధారంగా.. చావు రోజును చల్లగా చెప్పేస్తుందన్నమాట.డెత్ క్లాక్ వెబ్‌సైట్ ఇప్పటి వరకు 63 లక్షల మందికి.. వారి చావు డేట్ చెప్పింది. ఏఐ డెత్ క్లాక్ డేట్ ప్రకారం.. ఎంతమంది చనిపోయారో, లేదో తెలియదు, కానీ దీనికి సంబంధించిన వార్తలు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**ఎక్కువ కాలం జీవించడానికి టిప్స్**

ఎప్పుడు, ఎలా చనిపోతారో చెప్పడం మాత్రమే కాదు. ఎక్కువ రోజులు జీవించడానికి టిప్స్ కూడా డెత్ క్లాక్ చెబుతోంది.

ఆరోగ్యకరమైన బరువును మెయింటెన్స్
క్రమం తప్పకుండా వ్యాయామం
పొగ తాగడం మానేయండి
సమతుల్య ఆహారం
మద్యం పూర్తిగా మానేయండి లేదా తక్కువగా తాగండి
మంచి నిద్ర
క్రమం తప్పకుండా హెల్త్ చెకప్స్
ఒత్తిడిని తగ్గించుకోండి




**అనుబంధాలను పెంపొందించుకోండి**

ఎన్ని టెక్నాలజీలు వచ్చినా.. మనిషి ఎప్పుడు, ఎలా చనిపోతాడు అనే విషయం చెప్పడం అసాధ్యం. డెత్ క్లాక్ అనేది ఒక ఏఐ కాలిక్యులేటర్, దీనికి మీరిచ్చే సమాచారాన్ని బట్టి ఒక డేట్ చెబుతుంది. అదే ఖచ్చితమైన మరణ తేదీ కాదు. దీనిని సరదా కోసం మాత్రమే ఉపయోగించాలి. ఏఐ కాలిక్యులేటర్ అంచనా నిజమని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు.

# భారీగా పడిపోయిన పామాయిల్ దిగుమతులు

### భారీగా పడిపోయిన పామాయిల్ దిగుమతులు



భారత్ పామాయిల్ దిగుమతులు 2025 జనవరిలో 14 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. అదే సమయంలో సోయా దిగుమతులు భారీగా పెరిగాయి. సోయా దిగుమతులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే రెట్టింపు కంటే ఎక్కువ నమోదయ్యాయి. పామాయిల్ శుద్ధి చేసేందుకు అయ్యే ఖర్చు.. దానివల్ల సమకూరే మార్జిన్లు సోయా దిగుమతులకు కారణమైనట్లు నిపుణులు చెబుతున్నారు. పామాయిల్ దిగుమతులు పడిపోవడానికిగల కొన్ని కారణాలను విశ్లేషిస్తున్నారు.దిగుమతి చేసుకున్న పామాయిల్ రిఫైనింగ్ మార్జిన్లు తక్కువగా ఉంటున్నాయి. చాలా కంపెనీల రెవెన్యూపై దీని ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో కొన్ని ప్రాంతాలు పామాయిల్ ధరలను టన్నుకు 80-100 డాలర్లు తగ్గించాయి. అయినప్పటికీ దిగుమతులు మందగించాయి. ఇండోనేషియా, మలేషియా వంటి ప్రధాన పామాయిల్ ఉత్పత్తి దేశాలు ఎగుమతి సరఫరాలను కఠినతరం చేశాయి. ఇది సోయా నూనె వైపు మళ్లడానికి మరింత ప్రోత్సహించింది. ప్రపంచంలోనే అత్యధికంగా కూరగాయల నూనెలను కొనుగోలు చేస్తున్న భారత్ పామాయిల్ దిగుమతులు తగ్గడం ప్రపంచ మార్కెట్లపై గణనీయమైన ప్రభావం చూపుతుందని నిపుణులు భావిస్తున్నారు. భారత్ నుంచి డిమాండ్ తగ్గడంతో మలేషియా పామాయిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఫిబ్రవరిలో పామాయిల్ దిగుమతులు స్వల్పంగా పెరిగే అవకాశం ఉన్నప్పటికీ అవి సాధారణం కంటే తక్కువగానే ఉంటాయని భావిస్తున్నారు. సోయా దిగుమతులు కొద్దిగా తగ్గవచ్చుని, సన్‌ఫ్లవర్ నూనె దిగుమతులు స్వల్పంగా పెరగవచ్చుని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అంచనా వేసింది.




# మెరూన్ డ్రెస్సులో మెరిసిపోతున్న జాన్వీ కపూర్

# శివబాలాజీ, మధుమిత క్రేజీ కాంబో..

## గోదారికే సోగ్గాన్నే సాంగ్

టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న సెలబ్రిటీ కపుల్స్‌లో ముందు వరుసలో ఉంటారు శివ బాలాజీ–మధుమిత. ఈ రియల్ లైఫ్ కపుల్ కాంబో క్రేజీ పాటతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. గోదారికే సోగ్గాన్నే అనే జానపద గీతంలో నటించడం విశేషం. సోషల్ మీడియాలోని ఇన్‌ఫ్లూయెన్సర్ టాలెంట్‌ను వెలికితీయాలనే ఉద్దేశంతో ఈ మ్యూజికల్ ఆల్బమ్‌ను మొదలుపెట్టారని చెప్పింది మధుమిత. గోదారి యాసలో సాగే ఈ మ్యూజికల్ ఆల్బమ్ 8 నిమిషాల కంటెంట్‌తో ఉంటుంది. మేమిద్దరం సింగిల్ టేక్‌లో చేశామని శివబాలాజీ అన్నాడు. ఈ ఆల్బమ్‌ను మంచు విష్ణు హోంబ్యానర్ అవా ఎంటర్‌టైన్‌మెంట్‌పై రూపొందించారు. గోదారికే సోగ్గాన్నే పాటపై మీరూ ఓ లుక్కేయండి.









## థియేటర్స్‌లో ఈ సినిమాలు అట్టర్ ఫ్లాప్.. ఓటీటీలో మాత్రం రచ్చో రచ్చః

ఈ మధ్య కాలంలో ఎత పెద్ద హిట్ అయిన సినిమా అయిన రిలీజ్ అయిన కొద్ది రోజుల వ్యవధిలోనే థియేటర్స్‌లోకి వచ్చేస్తుంది. సినిమా హిట్ అయితే రెండు నెలల్లో ఓటీటీలో సందడి చేస్తుంది. అదే యావరేజ్ అయితే నెల కాకముందే ఓటీటీలో స్ట్రీమ్ అవుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే కొన్ని సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా హిట్ కాకపోయిన ఓటీటీలో మాత్రం సందడి చేశాయి. థియేటర్లలో బొక్క బోర్లా పడ్డ పడి డిజిటల్ ప్లాట్ ఫామ్స్ లో ఆ రెండు సినిమాలు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. ఈ ఏడాది ఒకే రోజు థియేటర్లలో విడుదలైన సినిమాలు థియేటర్స్‌లో పెద్దగా అలరించలేకపోయాయి. కాని ఓటీటీ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. అవి మరేవో కాదు ఎమర్జెన్సీ.. ఆజాద్. బాలీవుడ్ కాంట్రవర్సీ క్వీన్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వచ్చిన హిస్టారికల్ పొలిటికల్ డ్రామా ఎమర్జెన్సీ చిత్రం ఈ ఏడాది జనవరి 17న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో కంగనా ఇందిరా గాంధీ పాత్రలో కనిపించి అలరించింది. అయితే దాదాపు రూ.60 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.22 కోట్ల కలెక్షన్స్ మాత్రమే రాబట్టింది. కాకపోతే నెట్‌ఫ్లిక్స్ లో ఓటీటీలో స్ట్రీమ్ అవుతున్న ఈ చిత్రం టాప్ 3 ట్రెండింగ్ ప్లేస్ లో ఉంది. అంతేకాదు ఈ చిత్రానికి ఐఎమ్డీబీ 5.2 రేటింగ్ ఇచ్చింది.



## నో అప్డేట్స్.. అభిమానులకు నిరాశ తప్పదేమో!

ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్ పాన్ ఇండియా హీరోలుగా ఫుల్ క్రేజ్ సంపాదించారు. చరణ్ ప్రస్తుతం ఓ మూవీ చేస్తున్నాడు. మరో మూవీ లైనులో ఉంది. బన్నీ కూడా రెండు సినిమాల కోసం సిద్ధమవుతున్నాడు. సరిగ్గా ఇలాంటి టైంలో ఓ బ్యాడ్ న్యూస్ అభిమానుల మధ్య చర్చకు కారణమవుతోంది. హీరోలన్నాక సినిమాలు చేస్తుంటారు. మంచి రోజులు చూసుకుని అప్డేట్స్ ఇస్తుంటారు. ఇక పుట్టినరోజున గ్లింప్స్, పోస్టర్స్ లాంటివి రిలీజ్ చేస్తుంటారు. త్వరలో చరణ్ (మార్చి 27), బన్నీ (ఏప్రిల్ 8) బర్త్ డేలు రాబోతున్నాయి. దీంతో కొత్త మూవీ అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. కానీ ఈసారి అలాంటివేం ఉండవని తెలుస్తోంది. చరణ్–బుచ్చిబాబు సినిమాకు ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. కొన్నిరోజుల క్రితం ఈయన గుండెల్లో నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేరారు. డిశ్చార్జ్ కూడా అయిపోయి ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే గ్లింప్స్ విజువల్స్ రెడీ అయిపోయినా సరే మ్యూజిక్ బాకీ ఉండటంతో చరణ్ పుట్టినరోజు దీన్ని రిలీజ్ చేయడం కష్టమేనని మాట్లాడుకుంటున్నారు. మరోవైపు అల్లు అర్జున్ కొత్త మూవీస్ కి సంబంధించి పుట్టినరోజున అనౌన్స్ మెంట్స్ ఉండొచ్చని అనుకున్నారు. కానీ బన్నీ నానమ్మ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త సినిమాల ప్రకటన సరికాదని, వాయిదా వేసుకున్నట్లు సమాచారం. ఈ రూమర్స్ బట్టి చూస్తే త్వరలో మంచి రోజు చూసుకుని చరణ్, బన్నీ మూవీస్ అప్డేట్స్ రిలీజ్ చేస్తారనిపిస్తుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332